

16వ పేజీలో...

# జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్ ప్రియాంక అలా


కొత్తగూడెం, ఆగస్టు 1 – ప్రభాతవార్త: జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మర్యాద పూర్వకంగా కలిశారు. కోర్టులోని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 02, ఆగస్టు 2023 16 పేజీలు

ప్రభాతవార్త, ఖమ్మం

కళ్ల కలక వ్యాధి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపిస్తుంది. అంటు వ్యాధి కావడంతో ఒకరి నుండి మరొకరికి సోకుతుంది. రెండు, మూడు రోజులుగా కళ్ల కలక వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుంది. దీంతో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టారు. సూచనలు, సలహాలు, ఇస్తున్నారు. కళ్ల కలకతో నేత్రాలు ఎర్రగా మారడం, కళ్ల నుండి నీరు కారడం, కంటి రెప్పలు ఉబ్బడం, నిద్ర పోయినప్పుడు కళ్ల రెప్పలు అంటుకుపోవడం, పుసి రావడం, నొప్పి, దురద, మంట తదితర లక్షణాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదిస్తున్నారు. నివారణ చర్యల్లో భాగంగా మందులను వాడుతున్నారు. సహజంగా కళ్ల కలక బ్యాక్టీరియా, వైరస్ ద్వారా సంక్రమిస్తుందని డాక్టర్లు అంటున్నారు.

# కళ్లు.. కలకలం

- వ్యాప్తి చెందుతున్న కళ్ల కలక
- ఎర్రగా మారుతున్న నేత్రాలు
- బ్యాక్టీరియా. వైరస్ ద్వారా సంక్రమిస్తున్న వ్యాధి
- ఆందోళన వద్దంటున్న వైద్య నిపుణులు

వారం రోజుల పాటు భారీ వర్షాలు కురవడంతో గ్రామాలన్నీ వరద ప్రవాహంతో నిండిపోయాయి. ఇప్పుడిప్పుడే గ్రామాలు వరద నుండి తేరుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాధులు ప్రబలకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, సీఎస్ శాంతికుమారి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఉన్నతాధికారులు ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తమవుతున్న తరుణంలో వాతావరణంలో మార్పు ఫలితంగా వయస్సుతో సంబంధం లేకుండా కళ్ల కలక వ్యాధి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపిస్తుంది. అంటు వ్యాధి కావడంతో ఒకరి నుండి మరొకరికి సోకుతుంది. రెండు, మూడు రోజులుగా కళ్ల కలక వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుంది. దీంతో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టారు. సూచనలు, సలహాలు, ఇస్తున్నారు. కళ్ల కలకతో నేత్రాలు ఎర్రగా మారడం, కళ్ల నుండి నీరు కారడం, కంటి రెప్పలు ఉబ్బడం,

2 లో..



16వ పేజీలో...

# అటవీ భూముల ఆక్రమణకు పాల్పడితే.. కఠిన చర్యలు

- పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం
- కొత్త పోడు ఇకపై ఉండదు
- అటవీ రక్షణ, రెవెన్యూ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్



# రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌దే అధికారం

- రాష్ట్రం అల్లకల్లోలం అవుతుంటే పక్క రాష్ట్రంలో సీఎంకు ఏం పని
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో అధ్యక్షుడు పొంగులేటి
- పొంగులేటి సమక్షంలో భారీగా చేరికలు

# కన్నకొడుకును కడతేర్చిన తండ్రి

- గొడ్డలితో నరికి చంపిన వైనం
- మద్యం మత్తులో గొడవలు పాల్పడుతున్నాడని విసుచెందిన తండ్రి
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ, సీఐ



2వ పేజీలో...

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 1 – ప్రభాతవార్త: చేతికందిన కొడుకు తమకు వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటాడని భావించిన ఆ తల్లిదండ్రులు... కుటుంబానికి భారంగా మారాడే. అవివాహితుడైన కొడుకు సన్మార్గంలో ఉంటాడనుకుంటే మద్యానికి బానిసయ్యాడు... ఏదో ఒక




9వ పేజీలో...

# ఖమ్మంలో శిధిలావస్థ భవనాల తొలగింపు

# వెలవెలబోయిన పొంగులేటి సభ



2లో...

# కళ్ల కలక

మొదటి పేజీ తరువాయి

మానవుల్లో అతి ముఖ్యమైన జ్ఞానేంద్రియం కన్ను. సర్వేంద్రియాం నయనం ప్రధానం అన్నారు. ముఖంలో రెండు వైపులా అమర్చబడిన నేత్రాలు కెమెరాల వలె పనిచేస్తాయి. కాంతిని గుర్తించి నేత్ర నరాల ద్వారా మెదడుకు సమాచారాన్ని అందించే అవయవం నేత్రం. కన్ను నిర్మాణంలో మూడు పొరలు ఉంటాయి. బయటి, మధ్య, లోపలి పొరలు ఉంటాయి. దీనినే రెటీనా అంటారు. కళ్లు మెదడుకు కిటికీల వంటివి. మెదడు కంటే ముందే ప్రమాదాన్ని పసిగట్టేవి కళ్లు అని పరిశోధనల్లో వెల్లడైంది. నేత్రాలు మానవులకు చాలా ప్రధానమైనందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే మనిషి జీవితం అంధకారం అవుతుంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు విడతలుగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి పరీక్షలు చేసి కళ్లద్దాలు ఉచితంగా అందజేసిన సంగతి తెలిసిందే. వారం రోజుల పాటు భారీ వర్షాలు కురవడంతో గ్రామాలన్నీ వరద ప్రవాహంతో నిండిపోయాయి. ఇప్పుడిప్పుడే గ్రామాలు వరద నుండి తేరుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాధులు ప్రబలకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, సీఎస్ శాంతికుమారి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఉన్నతాధికారులు ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తమవుతున్న తరుణంలో వాతావరణంలో మార్పు ఫలితంగా వయస్సుతో సంబంధం లేకుండా కళ్ల కలక వ్యాధి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపిస్తుంది. అంటు వ్యాధి కావడంతో ఒకరి నుండి మరొకరికి సోకుతుంది. రెండు, మూడు రోజులుగా కళ్ల కలక వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుంది. దీంతో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టారు. సూచనలు, సలహాలు, ఇస్తున్నారు. కళ్ల కలకతో నేత్రాలు ఎర్రగా మారడం, కళ్ల నుండి నీరు కారడం, కంటి రెప్పలు ఉబ్బడం, నిద్ర పోయినప్పుడు కళ్ల రెప్పలు అంటుకు పోవడం, పుసి రావడం, నొప్పి, దురద, మంట తదితర లక్షణాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదిస్తున్నారు. నివారణ చర్యల్లో భాగంగా మందులను వాడుతున్నారు. సహజంగా కళ్ల కలక బ్యాక్టీరియా, వైరస్ ద్వారా సంక్రమిస్తుందని డాక్టర్లు అంటున్నారు. బాక్టీరియా ద్వారా సంక్రమిస్తే వారం రోజుల్లో తగ్గుతుందని, వైరస్ అయితే మూడు వారాల వరకు కళ్ల కలకతో బాధ పడాల్సి వస్తుందని పేరొ ్కంటున్నారు. పిల్లలకు సోకితే మాత్రం అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. పరిసరాలలో కళ్ల కలకతో ఎవరైనా ఉంటే భౌతిక దూరం పాటించాలని, వారు వాడిన వస్తువులు తాకకూడదని ఒకవేళ వస్తువులను ముట్టుకున్నా చేతులను నీటితో శుభ్రంగా కడుక్కోవాలని, కళ్ల కలక ఉన్నట్లయితే కళ్లద్దాలు వాడడం మంచిదని డాక్టర్లు అంటున్నారు. యాంటీ బయాటిక్ ఐ డ్రాప్స్, లూబ్రికేటింగ్ ఐ డ్రాప్స్ అరుదైన పరిస్థితుల్లో పెయిన్ కిల్లర్స్ వాడితే కళ్ల కలక వ్యాధిని నివారించవచ్చంటున్నారు. కళ్లు తెరిచి ఉండడంతో దుమ్ము, ధూళి, వేడి, చలి, నీళ్లు ఏదైనా ప్రభావం చూపించవచ్చు. దీంతో ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. దీనినే కళ్ల కలక అంటారు. దీనిని ఆంగ్లంలో మద్రాస్ ఐ అని అంటారు. కళ్ల కలక సాధారణ కంటి జబ్బు అయినప్పటికీ అదిలోనే నివారించుకోవాలి. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జాగ్రత్తలు పాటిస్తే అరికట్టవచ్చని డాక్టర్లు సూచిస్తున్నారు. రోజుకు 10-15 సార్లు చేతులు, కళ్లు శుభ్రం చేసుకోవాలి. కళ్లు నలపకూడదు. మసాలాతో కూడిన ఆహార పదార్థాలు తినకూడదు. ఎక్కువగా మంచి నీళ్లు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలి. గాలి, నీరు, టవల్స్, జేబు రుమాళ్లు వంటి దుస్తుల కారణంగా ఒకరి నుండి మరొకరికి వైరస్ వ్యాపిస్తున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని నేత్ర నిపుణులు పేర్కొంటున్నారు. రోజు రోజుకు కళ్ల కలక కేసులు పెరుగుతున్నాయి. వైరస్ మరింత వేగంగా వ్యాపిస్తుంది. జాగ్రత్తలు పాటిస్తేనే సాధ్యమైనంత తొందరలో ఈ అంటు వ్యాధిని నివారించవచ్చు. స్వంత వైద్యంపై ఆధారపడవద్దని నేత్ర వైద్య నిపుణులను సంప్రదించ చాలంటున్నారు. యాంటా బయాటిక్ స్టెరాయిడ్స్ స్వంతంగా వాడకూడదని డాక్టర్లు అంటున్నారు. విశ్రాంతి తీసుకుంటే వారం రోజుల్లో పూర్తిగా తగ్గుతుందని, దృష్టికి హాని ఉండదని వైద్యులు భరోసా ఇస్తున్నారు. కొంత మేరకు అసౌకర్యంగా ఉన్నప్పటికీ నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకో వాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా కంటి శుభ్రత చాలా అవసరమం టున్నారు. కళ్ల కలక సమస్య తీవ్రతను బట్టి వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకుంటే ఈ అంటు వ్యాధిని నివారించవచ్చు. అడెనో వైరస్ వంటి ప్రత్యేక వైరస్ సమూహాల కారణంగా వచ్చే పొలిక్యులర్ కళ్ల కలకతో ఆసుపత్రులకు వైద్య నిమిత్తం వెళ్తున్నారు. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టడంలో నిమగ్నమైంది.





# అక్టోబర్ 4న ఎలక్టోరల్ తుది పబ్లికేషన్ విడుదల

## రాజకీయ పార్టీల ప్రతినిదులతో పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్‌పై కలెక్టర్ సమీక్ష

ఖమ్మం, ఆగస్టు 1, ప్రభాతవార్త :

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అక్టోబర్ 4న ఎలక్టోరల్ తుది పబ్లికేషన్ విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. మంగళవారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలోని 1439 పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు, క్లెయిమ్స్ పై స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని, సెప్టెంబర్ 28న డిస్పోజల్ ఆఫ్ క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్ నిర్వహించి అక్టోబర్ 1న అభ్యంతరాలను పరిశీలించి ఫైనల్ పబ్లికేషన్ కొరకు కమిషన్ అనుమతి తీసుకోవడం జరుగుతుందని, అక్టోబర్ 4న తుది పబ్లికేషన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్‌ను ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, మధుసూదన్‌నాయక్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ రాధికగుప్తా, తహశీల్దార్ సుమ, శైలజ, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి నల్లమోతు తిరుమలరావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి బుర్ర ఉపేంద్ర, బీజేపీ పార్టీ ప్రతినిధి జీఎస్ఆర్పి విద్యాసాగర, సీపీఐ(యం) పార్టీ ప్రతినిధి యర్రా శ్రీకాంత్, సీపీఐ పార్టీ ప్రతినిధి తాటి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చింతనిప్పు, కృష్ణచైతన్య, టీడీపీ పార్టీ ప్రతినిధి కె కరుణాకర్, అధికారులు, తదతరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌దే అధికారం

- వెలవెలబోయిన పొంగులేటి సభ...
- నాయకత్వ లోపమే దీనికి కారణమా..!!
- ప్రజాదరణ ఉన్న నాయకుడి ప్రజలు ఎక్కడ..?
- కొత్తగూడెంలో పొంగులేటి క్యాడర్‌ఎక్కడ
- కాంగ్రెస్‌లో కుమ్ములాట మొదలైందా..?!

కొత్తగూడెం, ఆగస్టు 1 - ప్రభాతవార్త:

వర్షాలతో రాష్ట్రం అల్లకల్లోలం అవుతుంటే అదంతా వదిలేసి సీఎం కేసీఆర్ మహారాష్ట్రకు వెళ్లి ఆయన పార్టీలోకి నాయకులను ఆహ్వానిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో అధ్యక్షుడు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్‌లో మంగళవారం జరిగిన ఆత్మీయ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మరోసారి అధికార పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ భద్రాచలానికి ఇచ్చిన హామీల సంగతేంటని ఆయన ప్రశ్నించారు. నిన్న క్యాబినేట్‌లో మున్నేరుకు సైడ్ వాల్స్ కడతామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, తెలంగాణకు చెందిన మనిషి ఈ రాష్ట్రాన్ని పాలిస్తే ప్రజల కష్టాలన్నీ తొలగిపోతాయని, అందరూ భావించాలని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు మునుపునకు గురైన వారికి చేదోడు వాదోడుగా ఉన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని అన్నారు. అధికార పార్టీ నేతలందరూ అనుకుంటున్నట్లు అధికారం ఎవడబ్బ సొత్తు కాదన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, కోరం కనకయ్య, ఎడవల్లి కృష్ణ, నాగా సీతారాములు, విజయబాయి, ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పొంగులేటి అంటే అందరికీ తెలుసు... ప్రజాదరణ కలిగిన నాయకుడు అని... ఆయన వెన్నంటే ప్రజలు జనం నుంచి వచ్చిన నేతగా మంచి గుర్తింపు ఉంది... అయితే కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటి సారిగా కొత్తగూడెంలో సభను ఏర్పాటు చేశారు. ఆయన సమక్షంలో భారీగా చేరికలు జరిగాయి. అయితే ప్రజాదరణ కలిగిన నాయకుడి సమావేశానికి ప్రజలు కరువయ్యారు. కొత్తగూడెంలో పొంగులేటి అనుచరులు ఉన్న జన సమీకరణలో విఫలమయ్యారు. ఇది ఖచ్చితంగా నాయకత్వ లోపమే కారణమని పలువురు చెప్పుకుంటున్నారు. ప్రజాదరణ ఉన్న నాయకుడిగా సమావేశానికి ప్రజలు కరువయ్యారు. కొత్తగూడెంలో పొంగులేటి అనుచరులు ఉన్న జనసమీకరణలు విఫలమయ్యారు. ఇది ఖచ్చితంగా నాయకత్వ లోపమే కారణమని పలువురు చెప్పుకుంటున్నారు. ప్రజల్లో ఉన్న నాయకుడిగా సమావేశానికి ప్రజలు ఎక్కడ అంటూ ప్రశ్నిస్తున్నారు. కొత్తగూడెంలో పొంగులేటి క్యాడర్ ఎక్కడ అంటూ చెప్పకనే చెప్తున్నారు. స్థానికంగా ఉన్న నాయకులకు ప్రజల్లో ఎలాంటి గుర్తింపు ఉందో ఈ సభకు వచ్చిన ఆదరణను చూసి చెప్పవచ్చని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. దీనిని బట్టి కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాట మొదలైందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# కన్నకొడుకును కడతేర్చిన తండ్రి

(మొదటి పేజీ తరువాయి..)

రెండొందలు లాక్కొని తాగి తందనాలు ఆడుతున్నాడని ఆ తల్లిదండ్రులు రోజు కుమిలిపోయేవారు.. అయితే ఓపిక నశించిన తండ్రి ఆగ్రహించాడు. కోపోద్రిక్తుడై ఎన్నాళ్లీ గొడవలు అంటూ కొడుకుపై దాడికి పాల్పడ్డాడు. వెరసి ఆ కొడుకు ప్రాణమే తీసేసింది. కన్నకొడుకును తండ్రి గొడ్డలితో నరికి చంపిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ప్రధాన ఆస్పత్రి సమీపంలోని గౌతంనగర్‌కాలనీలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... గౌతంనగర్ కాలనీలో నివాసం ఉంటున్న జమ్ముల రాజయ్య తన కొడుకు అవివాహితుడైన శంకర్ (35) మద్యానికి బానిసై తరచూ కుటుంబ సభ్యులతో గొడవ పడుతున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారు జామున ఉదయం 4 గంటలకు తాను మద్యం తాగడానికి రూ.300 ఇవ్వాలని గొడవ చేస్తుండగా విసిగెత్తిన తండ్రి పక్కనే ఉన్న గొడ్డలితే అతన్ని నరికాడు. దీంతో శంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, సీఐలు అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు.

# గ్రామ పంచాయితీ కార్మికుల మౌన దీక్ష

తల్లాడ, ఆగస్టు 01, ప్రభాతవార్త

గ్రామ సేవకులు గత 27 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పంచాయితీ కార్మికులు వినూత్నంగా నల్ల రిబ్బన్లు ధరించి మౌన దీక్ష చేపట్టారు. ఎన్నో యేళ్ళ నుండి పంచాయితీల్లో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న తమను ప్రభుత్వం గుర్తించకపోవడంతో సమ్మెకు దిగి 27 రోజులు కావస్తున్నా కనీసం చర్చలు జరపకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

కొండూరి మద్దతు....

సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులు పొంగులేటి అనుచరుడు కొండూరి సుధాకర్ మద్దతు తెలిపి ఆర్ధిక సహాయం అందజేశారు.



ప్రభుత్వం పంచాయితీ కార్మికులను పట్టించుకోకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం తక్షణమే పంచాయితీ కార్మికులతో చర్చలు జరిపి ఆందోళన విరమించేలా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతిరెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, నారపోగు వెంకట్, ఎర్రి నరసింహారావు, పొట్టేటి బ్రహ్మారెడ్డి, బానోతు నాగేశ్వరరావు, సంగసాని శ్రీహరి, దురిశేటి కృష్ణ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి పరామర్శ

తల్లాడ, ఆగస్టు 01, ప్రభాతవార్త



తల్లాడ మండలంలో ఇటీవల అనారోగ్యానికి గురైన గొడుగునూరి లక్ష్మీరెడ్డి, వీర నరసింహారెడ్డి, దగ్గుల కృష్ణారెడ్డి కుటుంబాలను ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు అదనపు ఇంటి అద్దె అలవెన్స్‌లు మంజూరు చేయాలి



**కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుని తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్‌ప్రతినిధి బృందం మంగళవారం కలిసి సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఏజన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు అదనపు ఇంటి అద్దె అలవెన్సులు మంజూరు చేయాలని, అదే విధంగా రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయులకు బదిలీలు ప్రమోషన్‌తో పాటు పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు నూతన పీఆర్సీ ని ప్రకటించాలని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శర్మన్‌నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వీరునాయక్, రాష్ట్ర మీడియా కార్యదర్శి అజ్మీర వీర్యా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రమేష్‌బాబు, సంఘ నాయకులు ఈశ్వర్, గురుకుల విద్యాలయ ఉపాధ్యాయులు రవి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా బస్సు సౌకార్యలు కల్పించాలి



**కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:**
పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బస్సు సౌకర్యాలను కల్పించాలని ఖమ్మం డిపో సూపరింటెండెంట్ నాగేశ్వరరావుకి వినతిపత్రంను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు ప్రారంభమైన రెండేళ్ళు కావస్తున్న కళాశాలకు వెళ్ళాలంటే సరిగా బస్సులు లేక గ్రామం నుండి రోడ్డు దాకా నడుచుకుంటూ వచ్చి ఎక్కిన పరిస్థితి మండల కేంద్రంలో కనబడుతుంది. కామేపల్లి మండలం టేకులతండా బస్సు సౌకర్యం లేక విద్యార్థులు చదువులకు దూరమైన పరిస్థితి కనబడుతుంది. ఉదయం 8గంటలకు పంపించాలని జీకె బంజర చిమ్మపూడి గ్రామం వరకు బస్సు సౌకర్యాలు కల్పించాలని, విద్యార్థుల ఇన్ టైంలో కళాశాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని వారు అన్నారు. కానీ రవాణా శాఖ అధికారులు ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్న పరిస్థితి జిల్లాలో కనపడతుందన్నారు. తక్షణమే ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, సకాలంలో బస్సులు నడిచేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా కమిటీ సభ్యులు సాగర్, ప్రభు, జనార్దన్, నరేందర్, సాధిక్, పవన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు ఎంపి బండి ఆట వస్తువులు వితరణ

**సత్తుపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రుద్రాక్షిపల్లి గ్రామంలో హెట్రో డ్రగ్ అధినేత, ఖమ్మం రాజ్యసభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి సౌజన్యంతో అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులకు వివిధ రకాల ఆట వస్తువులను మరియు పరికరాలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతులు మీదుగా మంగళవారం అందజేశారు. అదే విధంగా గ్రామంలోని పశు వైద్య శాలలో పశువుల వైద్యం కోసం ఉపయోగించే వివిధ రకాల మందులను ఉంచేందుకు అవసరమైన రిఫ్రిజరేటర్‌లో పశువైద్యశాలకు వితరణగా అందించారు. గ్రామంలోని మొత్తం 7 అంగన్‌వాడీ సెంటర్‌ల విద్యార్థులకు కావాల్సిన ఆట వస్తువులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, మాజి ఎంపిటీసీ దాసరి శ్రీధర్‌రెడ్డి, రైతు సమన్వయ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ పూసి చిలకమ్మ, విద్యా కమిటీ చైర్మన్ ఆలీ, గ్రామస్థులు భద్రి, నడ్డి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత ఆశయంతో చదవాలి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 1, ప్రభాతవార్త :**
తల్లిదండ్రులు గర్వపడేలా విద్యార్థులు ఉన్నత ఆశయంతో చదవాలని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కుమార్తె దీప్తి అన్నారు. తిరుమలాయపాలెం, పిండిప్రోలు, పాపాయిగూడెం, తట్టెలపాడు ప్రభుత్వ పాఠశాలలను అంగన్వాడీ కేంద్రాలను బీఆర్ఎస్ నాయకులతో కలసి మంగళవారం ఆమె సందర్శించారు. విద్యార్థులతో సౌకార్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. దేశ భవిష్యత్తును మార్చే వక్తి విద్యార్థులకే ఉందని నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ చావా వేణ/గోపాలకృష్ణ, సర్పంచులు కొండబాల వెంకటేశ్వర్లు, బోడ మంచనాయక్, పరికపల్లి చంద్రశేఖర్, సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, ఆర్మీ గ్రామ శాఖ అధ్యక్షులు రేపాకుల రవి, ప్రధానోపాధ్యాయులు వాసిరెడ్డి జ్యోతి, శర్మిష్టమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యానికి తల్లిపాలు అమృతం



**తిరుమలాయపాలెం, ఆగస్టు 1, ప్రభాతవార్త :**
నవజాత శిశువుకి అమ్మపాలు అమధమని శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని సీడీపీవో బాల త్రిపుర సుందరి అన్నారు. తిరుమలాయపాలెం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయని పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహాజ రోగ నిరోదక శక్తి కలిగేలా చేస్తాయని తెలిపారు. అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అపోహలు వీడి తప్పకుండా బిడ్డకు తల్లిపాలు పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త గీత, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, బాలింతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంగన్నపేటలో ఉచిత ఆరోగ్య శిబిరం




**తల్లాడ, ఆగస్టు 01, ప్రభాతవార్త**
మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామంలో డాక్టర్ మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 45 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని వ్యాధులు ప్రబలకుండా ముఖ్యంగా ఇంటి పరసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. పాత టైర్లు, సీసాలు, రోలు, కొబ్బరి బోండాలు, పూల కుండీలు మొదలైన వాటిలో వర్షపు నీరు చేరటం వలన డెంగ్యూ వ్యాధిని కలుగుచేసే దోమలు పెరుగుతాయని అన్నారు. ఎవరికైనా జ్వరాలు వస్తే వెంటనే తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చి ఉచితంగా వైద్యపరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ భాస్కర్, హెల్త్ సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, కార్యదర్శి చంద్రశేఖర్, ఎఎన్ఎం శిరీష, శ్రావణి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ట్రాక్టరు ఢీ కొని యువకుడు మృతి

**కారేపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త :**



సింగరేణి మండలం రేలకాయలపల్లి పంచాయితీ పరిధిలో గల తవిస బోడు గ్రామానికి చెందిన నూనావత్ కళ్యాణ్ అనే యువకుడు సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ ఢీ కొనడంతో మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.... సోమవారం రాత్రి కళ్యాణ్ సుమారు 10గంటల సమయంలో పని ముగించుకొని తన బాబాయ్ అజ్‌మీరా, చిన్నేశ్వరరావుతో కలిసి గేట్ రేలకాయల తన ఇంటికి వెలుతున్నారు. ఈ క్రమంలో ఆ మార్గంలో ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా వస్తుండటంతో కళ్యాణ్ బైక్ దిగి ట్రాక్టర్‌ను నిలిపివేసే ప్రయత్నం చేశారు. కాగా అతి వేగంగా వాహనం నడుపుతున్న టేకులపల్లికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మాలోత్ శివాజి తన వాహనాన్ని నిలిపి వేసేందుకు ప్రయత్నించిన కళ్యాణ్‌కు ట్రాక్టర్ ఢీకొట్టగా క్రిందపడిపోగా తలకు బలమైన గాయం అయింది. దీంతో స్దానికులు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వం ఆస్పత్రికి తరలించగా వైద్య చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. దీనికి సంబందించి మృతుని తండ్రి నునావత్ వెంకన్న ఫిర్యాదు చేయగా కారేలప్లి ఎస్సై పి రామారావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాడు.

## జిల్లా స్థాయిలో కాంగ్రెస్‌కు ఆదరణ



**కారేపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త :**
కారేపల్లి జిల్లా స్దాయిలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని రాబోయే ఎన్నికల్లో 10సీట్లు గెలవడం ఖాయమని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ గాంధీభవన్‌లో మంగళవారం జరిగిన మహిళా సదస్సులో సింగరేణి మండలానికి చెందిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పడాల మంజలు పాల్గొని మర్యాదపూర్వకంగా అఖిల భారత కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నేత డిఔజ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ గూర్చి సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీ ఆదరిస్తున్నారని తెలిపారు. వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గాల్లో విస్తృత పర్యటనలు జరిపి గడపగడపకు పార్టీ ప్రచారాన్ని చేస్తున్నట్లు తెలిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌లో ఆయిల్, కాపర్ వైర్ చోరీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**
దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన



కొమరం దామోదర్‌రావు అనే రైతు పొలంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌లోని కాపర్‌వైర్, ఆయిల్‌ను గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. మంగళవారం వ్యవసాయ పనుల నిమిత్తం పొలంలోని వెళ్ళిన కొమరం దామోదర్‌రావు తమ పొలంలో ట్రాన్స్ ఫార్మన్ దిమ్మపై నుండి కింద పడిపోవడాన్ని గమనించి దగ్గరకు వెళ్ళి చూడగా ఆ ట్రాన్స్ ఫార్మర్‌లోని కాపర్, ఆయిల్ చోరీ అయినట్లు గుర్తించాడు. గత సంవత్సరం కూడా గోదావరి వరదలు వచ్చి తగ్గిన తరువాత మోటార్‌కు ఉండే కాపర్ వైర్‌ను కూడా గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని ఆయన వాపోయాడు. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.




## అనారోగ్యబాధితుడికి అండగా పొదెం మధు యువసేన

**-ఆర్థిక సహాయం అందించిన యువసేన అధ్యక్షుడు మణికంఠ**

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన కోట్ల సత్యనారాయణ, శివలక్ష్మిల కుమారుడు అఖిల్‌తేజ అనే విద్యార్థి అనారోగ్యానికి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న పొదెం మధు యువసేన అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మణికంఠ, యువసేన సభ్యులు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని చేశారు. ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ .. ప్రతి పేదవారికి అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీనే అని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. పారుక్, నవీన్, వెంకట్, సన్నీ, కోటి, అశోక్, భీహెర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి నిత్యావసరాలు పంపిణీ

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*



శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ భద్రాచలం ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యానికి గురై బాధ పడుతున్న రాఘవుల రమణాచారి కుటుంబానికి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అనుగోజు నర్సింహాచారి, గౌరవ అధ్యక్షులు బొద్దోజు శ్రీనుల చేతుల మీదుగా నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షులు అనుగోజు మధుసూదనచారి, ప్రధాన కార్యదర్శి అప్పారి రాము, కోశాధికారి కదర్ల రాము, యూనియన్ సభ్యులు ఇల్లా సతిబాబు, చాట్ల శ్రీను, అరటి కట్ల రాము, తళ్ళా బత్తుల అనిల్‌కుమార్ అనుగోజు శ్రీను, తళ్ళాబత్తుల శివ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి

*సారపాక ప్రభాతవార్త:*



గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచేంత వరకు సమ్మె కొనసాగుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సమ్మె కేంద్రాన్ని సందర్శించి, మాట్లాడుతూ.. జులై 31న కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడి అనంతరం కొనసాగిస్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యే అంతరకు సమ్మెలో ఉంటారని, తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైన కళ్ళు తెరవాలని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యాకోబు, సురేష్, రాజు, ఎస్‌కే.జాన్, ధమంతి, శ్రీను, ఏడుకొండలు, బత్తుల పుష్ప, పున్నం, వెంకటమ్మ, పద్మ, రాధా తదితరులు పాల్గొన్నారు.

## వరి విత్తనాలు విత్తే పద్ధతిపై అవగాహన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

మండల పరిధిలోని పెద్ద బండిరేవు గ్రామంలో వరి విత్తనాలు విత్తే పద్ధతిపై ఐటీసీ ఎంఎస్‌కే బంగారు భవిష్యత్తు వారి ఆధ్వర్యంలో రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. వ్యవసాయ పెట్టుబడిని తగ్గించడంతోపాటు కూలీల ఎద్దడిని తగ్గించడం, నీటిని ఆదా చేయడం, సాంప్రదాయ పద్ధతి కంటే డీఆర్ఎస్ పద్ధతిలో అధిక దిగుబడులు సాధించవచ్చునని సంస్థ ప్రతినిధులు రైతులకు వివరించారు. రైతులు సంఘాలుగా ఏర్పడి ఈ యొక్క పద్ధతికి సంబంధించిన డ్రమ్ సీడర్స్, సీడ్ డ్రిల్లర్, పరికరాలను అందించారు. వర్ధశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, ఏఈవో ఆసినా, ఐటీసీ ఎంఎస్‌కే మేనేజర్ హేమంత్, పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ విధానం రద్దుపై అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటన చేయాలి

**-సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి**

*చర్ల ప్రభాతవార్త:*



గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాల పెంపుదల, మల్టీపర్పస్ విధానం రద్దు పైన ఆగస్టు మూడు నుండి జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల వేదికగా ప్రభుత్వం ప్రకటన చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి, జిల్లా కోశాధికారి జి.పద్మ డిమాండ్ చేశారు. గత 27 రోజులుగా సమ్మెలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల వివక్ష ప్రదర్శిస్తుందని విమర్శించారు. అధికారులను ఉసిగొల్పి సమ్మెను విచ్ఛిన్నం చేయడం కోసం ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం యొక్క బెదిరింపులకు భయపడేది లేదని, డిమాండ్ల పరిష్కారం చేసే వరకు సమ్మె యధావిధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజల మీద ఉన్న గౌరవంతోనే బాధ్యతాయుతంగా గోదావరి వరదలు అధిక వర్షాల సందర్భంగా సహాయ కార్యక్రమాలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి, జేఏసీ మండల కన్వీనర్ కళ్యాణ్, సిఐటియు నాయకులు తాళ్లూరి కృష్ణ, కొమరం కాంతారావు, శ్యామల వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ యూనియన్ సిఐటియు నాయకులు ప్రేమ్, కల్లూరి నరసింహారావు, రాజేష్, సంతోషమ్మ, నరసింహారావు, లక్ష్మణ్, ప్రసాద్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడికి పరామర్శ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి (సత్యాలు) ద్విచక్రవాహనంపై వెళ్తూ ప్రమాదశాత్తు కింద పడడంతో కాలుకు గాయం అయ్యింది. హైద్రాబాద్‌లోని కాలుకు శస్త్ర చికిత్స చేయించుకుని తిరిగి వచ్చిన సత్యాలును పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం పరామర్శించారు. దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, చర్ల మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు బోదెబోయిన బుచ్చయ్య, ఆర్‌టీఏ డైరెక్టర్ గూడపాటి శ్రీనివాస్, భద్రాచలం, వెంకటాపురం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అరికెల్ల తిరుపతిరావు, గంపా రాంబాబు, బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం ప్రధాన కార్యదర్శి కొణికెట్టి కృష్ణమూర్తి, తదితర నాయకులు పరామర్శించారు. త్వరగా కోలుకొని పార్టీకు, ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు.



## ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

**-ఐటిడిఏ పీవోను కలిసి వినతిపత్రం సమర్పించిన ఏఎస్పీ డివిజన్ అధ్యక్షుడు మల్లుదొర**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



ఐటిడిఏ పరిధిలో ఉన్న ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలని నూతనంగా విధుల్లో చేరిన భద్రాచలం ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్‌ను ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సొందె మల్లుదొర మంగళవారం పీవో ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలను అమలు చేయాలని, ఆదివాసీలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తమ సేవలు ఉపయోగించాలని ఆయన పీవోకు విజ్ఞప్తి చేశారు. భద్రాచలం, ఏటూరునాగారం, డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

## చదువుల తల్లికి చేయూత

**-నిరుపేద విద్యార్థినికి దుమ్ముగూడెంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం**

**-ఐఐటీ సీటు సాధించిన కొర్సా లక్ష్మికు రూ.25వేల ఆర్థిక సహాయం అందజేత**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



నిరుపేద ఆదివాసీ కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుండి విద్యపై మక్కువతో కష్టపడి చదువుకుని పాట్నాలో ఐఐటీ సీటు సాధించిన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన కొర్సా లక్ష్మి అనే విద్యార్థినికి దుమ్ముగూడెం సీఎస్ఐ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆమెకు రూ.25వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందించారు. దుమ్ముగూడెం మండలంలోని కాటాయిగూడెం గ్రామానికి చెందిన కొర్సా కన్నయ్య, శాంతమ్మల కుమార్తె అయిన కొర్సా లక్ష్మి ఇటీవల పాట్నాలోని ఐఐటీలో సీటు సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఈ విద్యార్థిని ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుందనే కొన్ని పత్రికల్లో ప్రచురితమవ్వడంతో అందుకు స్పందించిన దుమ్ముగూడెం గ్రామంలో సీఎస్ఐ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. దీంతో తమ స్నేహితులను సంప్రదించిన పూర్వ విద్యార్థులు యామన షణ్ముఖరావు, కొత్రపాటి సూర్యప్రకాశరావు (రాము), సరెళ్ళ రాధాకృష్ణ, ఎం.డీ.జానిపాషా, శిరసాని దుర్గారావు, బైరెడ్డి రాధిక, సౌజన్య, తిరుమలాదేవి, లగడపాటి రమేష్, కందుకూరి గణేష్‌లు తమ స్నేహితులకు విషయాన్ని తెలిపి రూ.20వేలను స్నేహితుల ద్వారా సేకరించారు. వాటితో పాటు యూఎస్ఏలో ఉంటున్న కొల్లు రవికాంత్, సుధా కాట్రగడ్డలు పూర్వ విద్యార్థి అయిన కొత్రపాటి సూర్యప్రకాశరావు (రాము ద్వారా) రూ.5వేలను సేకరించారు. దుమ్ముగూడెం సీఎస్ఐ పాఠశాలలో ఆ విద్యార్థినిని ఘనంగా సన్మానించి రూ.25వేలను అందించారు. భవిష్యత్తులో మంచిగా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఐఐటీ సీటు సంపాదించిన కొర్సా లక్ష్మితో పాటు తల్లిదండ్రులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ఎం.డీ.జానిపాషా, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, గ్రామస్తులు కొత్తూరి సీతారామారావు, కెల్లా శేఖర్, అంగన్‌వాడీ టీచర్లు, కమలాదేవి, గజలక్ష్మి, రాణి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వామి గౌడ్ సేవలు ఎనలేనివి

**ప్రతి కార్యకర్త తన బాటలో నడవాలి**

**సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత్‌రావు**

చింతకాని ప్రభాతవార్త :

సీపీఐ సీనియర్ నాయకులు దూసరి స్వామి గౌడ్ పార్టీకి మరియు గ్రామానికి చేసిన సేవలు ఎనలేనివని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత్‌రావు అన్నారు. కామ్రేడ్ స్వామి గౌడ్ 21వ వర్ధంతిని పురస్కరించుకుని నేరడ గ్రామంలో ఆయన స్థూపం వద్ద హేమంత్‌రావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ..ఎక్కడో హైదరాబాద్ నుండి ఒక్కడిగా వచ్చి గ్రామంలో పేద ప్రజల సమస్యలపై పోరాడుతూ సేవా భావంలో తనదైన ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. రైతాంగ సాయుధ పోరాటం సమయంలో గ్రామ సర్పంచ్‌గా ఉండి పేదలకు భూములు పంచిన ఘనత తనదేనని అన్నారు. అంతేకాకుండ గ్రామంలో మొదటి సారిగా పాఠశాలనునెలకొల్పి పేద విద్యార్థుల చదువుకు కృషి చేశారని గుర్తు చేశారు. గ్రామంలో ప్రతి సీపీఐ కార్యకర్త ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. అనంతరం రోడ్డు యాసిడెంట్‌లో గాయపడిన సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి షేక్ దస్తగిరిని పరామర్శించి బాగోగులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు దూసరి శ్రీరాములు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పగిళ్ళపల్లి ఏసు సీనియర్ జర్నలిస్టు దూసరినేతాజీ, మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాల రావు, పెరిక ప్రభాకర్‌రావు, జి వెంకన్న, గోగుల ఆది, మట్టా రవి, మహేష్ పాల్గొన్నారు.








## తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన



ఎర్రుపాలెం, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం మండలంలోని మంగళవారం జమలాపురం అంగన్‌వాడీ సెంటర్ నందు ఆగష్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఏసీడీపీవో కృష్ణశ్రీ మాట్లాడుతూ .. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, ప్రతి ఒక్కరూ బిడ్డ పుట్టిన అరగంటలోపు ముర్రుపాలు పట్టించాలని, ముర్రుపాలలో అనేక ఔషధగుణాలు ఉన్నాయని శిశువులలో వ్యాధి నిరోధక శక్తి పెంచడంతో పాటు అనేక రోగాల భారిన పడకుండా కాపాడతాయని, నెలలోపు శిశువులలో జరిగే మరణాలను నివారించవచ్చని, 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, బిడ్డకు పాలివ్వడం వలన తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్, అండాశయ క్యాన్సర్‌లు వచ్చే అవకావం తక్కువగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శాయిరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శశి, అంగన్‌వాడీ టీచర్‌లు త్రివేణి, ఆశావర్కర్‌లు సునీత, నాగమణి, పాల్గొన్నారు.

## సర్కిల్ పరిధిలో లాఅండ్ఆర్డర్‌పై ప్రత్యేక దృష్టి

**-సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు**

**-'ఫ్రెండ్లీ'పోలీసింగ్ అమలుతో 'నేరాల'పై నిఘా**

మధిర,ఆగస్టు1(ప్రభాతవార్త

మధిర సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలు నేరాల అదుపుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మధిర సిఐ జె.వసంత్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన సర్కిల్ పరిధిలోని ఎర్రుపాలెం, మధిరటౌన్, రూరల్, బోనకల్ ఎస్‌ఐలతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంతరాష్ట్ర సరిహద్దుగా గలిగిన మధిర ప్రాంతంలో రానున్న ఎన్నికల ప్రక్రియ నేపధ్యంలో పటిష్ఠమైన చర్యల దృష్ట్యా ప్రణాళికాయుతంగా భద్రతా,తనిఖీలను ముమ్మరం చేయనున్నామన్నారు. జిల్లాలోనే అత్యంత సున్నిత ప్రాంతాలుగా ఉన్న గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలతో సమన్వయంతో శాంతిభద్రతలపై పర్యవేక్షణను నిర్వహించనున్నామన్నారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో 'ఫ్రెండ్లీపోలీసింగ్'ను అమలుచేయడం ద్వారా చట్టపరిధిలో న్యాయం కోసం వచ్చే వారికి పారదర్శకమైన సేవలను అందించడం జరుగుతుందన్నారు. నేర సంబంధ అంశాలకు, అపరిచితవ్యక్తుల సంచారం, ఇతర నిషేధిత వస్తువుల అమ్మకాలు ఇతర అంశాలకు చెందిన సమాచారాన్ని ప్రజలు గుర్తిస్తే స్థానికంగా ఉన్న పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలకు కాని,100కు గాని ఫోన్‌చేసి తమవంతు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. మండల కేంద్రాల పరిధిలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు వాహనాల తనిఖీలను ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. వాహనాల చట్టం పరిధిలో వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని, లైసెన్స్ లేనివారికి, మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని ప్రజలను సిఐ వసంత్‌కుమార్ కోరారు. ప్రజలు ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలన్న అత్యుత్సాహాన్ని ప్రదర్శించవద్దని, చట్టపరిధిలోని ఏదేని సమాచారాన్ని సంబందితశాఖల అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈసమావేశంలో మధిర టౌన్ ఎస్‌ఐ. ఇ.రాజేష్,రూరల్ ఎస్‌ఐ ఉపతుల్‌రఫి,ఎర్రుపాలెం ఎస్‌ఐ సురేష్,బోనకల్‌ఎస్‌ఐ సాయికుమార్‌లు ఉన్నారు.



## అయ్యవారి గూడెం రైతులకు పాస్ పుస్తకాలు అందించిన గోసు

ఎర్రుపాలెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన 120 మంది రైతులకు గ్రామ సర్పంచ్ గోస రామారావు మంగళవారం ప్రభుత్వం మంజూరు చేసిన భూమి హక్కు పట్టాదారు పాసు పుస్తకాలను అందించారు. అయ్యవారిగూడెం గ్రామంలో సన్న, చిన్న కారు రైతుల ఆధీనంలో ఉన్న గ్రామకంట సామూహిక భూములు గత 40 సంవత్సరాలుగా రైతులు తమ ఆధీనంలో ఉంచుకుని వ్యవసాయం చేస్తున్నారు. అయినా కూడా అట్టి భూమిపై వారికి ఎటువంటి హక్కులు ప్రభుత్వం కల్పించలేదు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామసర్పంచ్ గోస్ రామారావు ఆధ్వర్యంలో రైతులు కలెక్టర్, తహసిల్దార్‌కి ఈ విషయంపై పలు సార్లు విన్నవించడం జరిగింది. కలెక్టర్ గౌతమ్, తహసిల్దార్ తిరుమలచారి కృషితో 284, 285, 290, 291 సర్వే నెంబర్లలో ఉన్న గ్రామ సామూహిక బాడువ భూమి 95 ఎకరాలకు గాను 120 మంది చిన్న, సన్న కారు రైతులకు ప్రభుత్వం పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేసింది. తమకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసిన కలెక్టర్ గౌతమ్, తహసిల్దార్ తిరుమల చారి, గ్రామపంచాయతీ సర్పంచ్ గోసు రామారావులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామారావు మాట్లాడుతూ.. గ్రామ రైతులు 40 సంవత్సరాల నిరీక్షణ, కలెక్టర్ గౌతం, తహసిల్దార్ తిరుమల చారి చొరవతో తీరిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## రామాలయభూమిని పరిశీలించిన అధికారులు

**-ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఫిర్యాదు**



మధిరటౌన్,ఆగస్టు1(ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయానికి చెందిన భూమిని దేవాదాయశాఖ ఖమ్మం డివిజన్ పరిశీలకురాలు సమత పరిశీలించారు. స్థానిక భరత్ విద్యాసంస్థల భవనానికి సమీపంలో ఉన్న భూమిలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రహదారి నిర్మాణానికి చర్యలు చేపడుతున్న నేపధ్యంలో దీనిని నిలువరించేందుకు గాను పరిశీలనకు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈప్రాంతంలో సుమారు అర ఎకరం భూమి రామాలయానికి చెందినది ఉన్నదని, దీనిని కొంతకాలంగా లీజ్‌కు ఇస్తున్నామన్నారు. ఈస్థలంలో ఎటువంటి పనులు చేపట్టరాదని కోరుతూ రెవెన్యూ,పోలీస్ అధికారులకు,మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు సమత తెలిపారు. ఇవో సిహెచ్.రామకోటేశ్వరరావు,మేనేజర్ ఆంజనేయులు, రామాలయం ఛైర్మన్ పల్లపోతుప్రసాదరావు,మృత్యుంజయస్వామి ఆలయఛైర్మన్ వంకాయలపాటినాగేశ్వరరావు,రామాలయం అర్చకులు శ్రీనివాసుల నారాయణాచార్యులు, మృత్యుంజయస్వామి అర్చకులు రాయప్రోలు వెంకటసత్యనారాయణశర్మ,వినాయక ఆలయఅర్చకులు రవిశాస్త్రి,జూనియర్ అసిస్టెంట్ రాధ తదితరులున్నారు.

## మైనర్‌లకు వాహనాలు ఇవ్వకండి



మధిర,ఆగస్టు1(ప్రభాతవార్త

మైనర్‌లకు వాహనాలను ఇవ్వవద్దని ఏదైనా జరుగరాని ప్రమాదం జరిగితే వాహనయజమానితో పాటు తల్లితండ్రులపై నేరం అన్వయించబడుతుందని మధిరటౌన్ ఎస్‌హెచ్‌వో ట్రైనీ ఐపిఎస్ అవినాష్‌కుమార్ సూచించారు. మంగళవారం మడుపల్లి గ్రామంలోని గ్రంధాలయం ప్రాంగణంలో ప్రజలతో పలు అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. గ్రామాలలో సిసికెమెరాల ఏర్పాటు ద్వారా నేరస్తులను గుర్తించడంతో పాటు గ్రామపరిధిలో జరిగే పరిస్థితులను పోలీస్‌శాఖ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు,మైనర్లకు ఎట్టిపరిస్థితుల్లో వాహనాలను ఇవ్వరాదన్న ఆయన యువత మత్తుపదార్థాలకు అకర్షితులయ్యే పరిస్థితులనుండి దూరం చేయాలని, గ్రామాలలో నిషేధిత పదార్థాల జాడలు లేకుండా చూడాలని కోరారు. సైబర్ నేరస్తులు బిన్నమైన రీతుల్లో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుంటారని, వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని, అనవసర యాప్‌లను వినియోగించకుండా ఉండాలని, అలాగే ఎవరికిపడితే వారికి ఏటిఎం పిన్ నెంబర్‌లు, ఓటిపిలను చెప్పరాదని సూచించారు. ఈకార్యక్రమంలో స్టేషన్ కు చెందిన పోలీసులు పాల్గొన్నారు.

## ప్రజలకు వైద్యసేవలను అందేలా చూడండి

మధిర,ఆగస్టు1(ప్రభాతవార్త



ప్రజలకు వైద్యసేవలను అందించేందుకు వీలుగా వైద్యులు సిబ్బంది అందు బాటులో ఉండాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండి తోకలతజయాకర్ కోరారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 18,7 వార్డులలో ఉన్న బస్తీదవాఖానాలను ఆమె తనిఖీ చేసారు. ప్రస్తుతం వర్షాకాల సీజన్‌లో వ్యాపించే జ్వరాలు, ఇతర వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రాథమికంగా వ్యాధుల బారిన పడిన వారిని గుర్తించి వైద్యసేవలను అందించాలని కోరారు.




## జిల్లా యువజన క్రీడల అధికారిగా వరదారెడ్డి

కొత్తగూడెం స్పోర్ట్స్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:

జిల్లా యువజన, క్రీడల అధికారిగా వరదారెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు టీఎస్ఎస్టీఈపీ చైర్మన్ ఆదేశాల ప్రకారం ఈ నెల 1వ తేదీ నుంచి ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఇక నుంచి వరదారెడ్డి కొనసాగనున్నారు.

## తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల పాత్ర ముఖ్యం

- జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

కొత్తగూడెం, ఆగస్టు 1 - ప్రభాతవార్త:



ఎన్నికల ప్రక్రియలో నిర్వహణలో పకడ్బందీ ఓటరు జాబితా ప్రధానమని, తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల పాత్ర అత్యంత ముఖ్యమని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో రాజకీయ పార్టీల నాయకులతో ఆయన సమీక్షించారు. అక్టోబర్ 4వ తేదీన ప్రకటించనున్న ఓటరు తుది జాబితా రూపకల్పనలో ఎలాంటి పారపొట్లకు తావు లేకుండా ఓటరు జాబితా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ చేయడం, పోలింగ్ కేంద్రాలకు హద్దులు కేటాయించడం జరుగుతుందని, గత ఏడాది జనవరి 5 నుంచి ఈ ఏడాది జనవరి 5వ తేదీ వరకు తొలగించిన ఓటరు జాబితా విచారణ ప్రక్రియ కొనసాగుతుందని, మీ దృష్టికి వచ్చిన సమస్యలను తెలియజేయాలని అన్నారు. ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సురేష్‌కుమార్, సిబ్బంది నవీన్, సీపీఎం నుంచి అన్నవరపు సత్యనారాయణ, బీఆర్ఎస్ నుంచి అన్వర్, సీపీఐ నుంచి కంచర్ల జమలయ్య, వై.శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్ పాల్గొన్నారు.

## శ్రీచైతన్య విద్యార్థులకు ప్రపంచ స్థాయిలోనే మొదటి బహుమతి

పాల్వంచ, ఆగస్టు 1 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు నాసా ఆధ్వర్యంలో నిర్వహించిన నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్టులో సాయిరాం, అక్షయ, భార్గవ్ సాయి, అక్షర, తనుశ్రీ, లక్ష్మీప్రసన్న, శరణ్యారెడ్డి, కామాక్షి, ధనిక్ చౌదరి టీమ్‌గా ఏర్పడి నయార అనే పేరుతో స్పేస్ కాలనీ ప్రాజెక్టు రూపొందించి ప్రపంచ స్థాయిలోనే మొదటి బహుమతి సాధించి పాల్వంచ చరిత్రలోనే కొత్త అధ్యాయాన్ని లిఖించారు. ఇదేకాకుండా 18 మంది విద్యార్థులు టీమ్‌గా ఏర్పడి రూపొందించిన ఇంకొక ప్రాజెక్టు 'లోక' జాతీయ స్థాయిలో మూడవ బహుమతి సాధించడం అనేది గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా విద్యార్థులను షీల్డులు, గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నాగబాబులు అభినందించారు. ఈ విజయాన్ని సాధించిన సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆర్ఐ జయప్రకాష్, కో ఆర్డినేటర్ వెంకట్, విజయం సాధించిన వారిని, పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.



# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

- 30 మంది ట్రాక్టర్ల యజమానులను తహసీల్దార్ ఎదుట బైండోవర్
- పాల్వంచ సీఐ వినయ్‌కుమార్



పాల్వంచ, ఆగస్టు 1 - ప్రభాతవార్త:

పాల్వంచ సర్కిల్ పరిధిలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ట్రాక్టర్ యజమానులపై కఠిన చర్యలు తప్పవని సీఐ వినయ్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పాల్వంచ పట్టణ, మండలంలోని 30 మంది ట్రాక్టర్ యజమానులను తహసీల్దార్‌కు బైండోవర్ చేశారు. ముకలపల్లి, బూర్గంపాడు మండలాల్లో సైతం మరో 50 మందిని బైండోవర్ చేయనున్నట్లు చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బైండోవర్ చేయబడిన ప్రతీ ఒక్కరు రూ.2 లక్షల పూచికట్టు సమర్పించాలన్నారు. భవిష్యత్తులో వారు ఇదే తరహా నేరానికి పాల్పడితే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రించడానికి సర్పంచ్‌లు సైతం పోలీసులకు సహకరించాలన్నారు. ఫుల్‌వీల్స్ ట్రాక్టర్లతో రోడ్లను ధ్వంసం చేస్తే సహించేది లేదని అన్నారు. కాంట్రాక్టర్లకు నంబర్లు ప్లేట్లు ఉండాలని, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. లైసెన్సు కలిగిన డ్రైవర్లు ఉండాలని, మద్యం సేవించి ట్రాక్టర్లను నడపరాదని అన్నారు. తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించానని, అందులో భాగంగానే ప్రమాదాల నివారణకు నిబంధనలకు విరుద్ధంగా డివైడర్ల మధ్యలో ఏర్పాటు చేసుకున్న మార్గాలను మూసివేయడానికి సంబంధిత అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎస్సై రాము, అడిషనల్ ఎస్సై రాఘవయ్యలు పాల్గొన్నారు.

## పొంగులేటి వర్గీయుల అత్యుత్సాహం

- బైక్ ర్యాలీలో కాంట్రాక్టు కార్మికుడిపై దాడి
- రౌండప్ చేసి మరీ చితకబాదిన యువకులు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 1 - ప్రభాతవార్త:





పొంగులేటి వర్గీయులు మరీ అత్యుత్సాహం ప్రదర్శించారు. తామే కొత్తగూడెం ఏలుతున్నట్లు ఫీలయ్యారో ఏమో కానీ తప్పుకోండని చెప్పిన కాంట్రాక్టు కార్మికుడిపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డారు. తీవ్ర గాయాలపాలైన సదరు వ్యక్తి పోలీసులను ఆశ్రయించాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. జిల్లాకేంద్రమైన కొత్తగూడెం క్లబ్‌లో మంగళవారం పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, పొంగులేటి వర్గీయులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్తగూడెం నుంచి లక్ష్మీదేవిపల్లి మండలం పాలకేంద్రం మీదుగా ఈ ర్యాలీ జరిగింది. అదే సమయంలో రామవరంకు చెందిన గొర్రె రాజశేఖర్ అనే వ్యక్తి పాల్వంచ కేటీపీఎస్‌లో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తూ పాల్వంచ నుంచి రామవరానికి తన స్కూటీపై వస్తున్నాడు. ఈ ర్యాలీలో ఇరుక్కున రాజశేఖర్ తనకు దారి ఇవ్వాలని, ఆస్పత్రికి వెళ్లాలని, తప్పుకోండని చెప్పడంతో రెండు బైక్‌లపై యువకులు రౌండప్ చేసి విచక్షణా రహితంగా అతనిపై దాడికి పాల్పడ్డారు. చేతికి, నడుముకు గాయాలు కావడంతో పాటు స్కూటీ కూడా డ్యామేజ్ అయింది. వెంటనే సదరు వ్యక్తి లక్ష్మీదేవిపల్లి పోలీసులను ఆశ్రయించాడు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన న్యాయశాఖ ఉద్యోగులు

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:



జిల్లా కోర్టుకు వచ్చిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ను న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్, ఉపాధ్యక్షురాలు ప్రమీల, ట్రెజరర్ లగడపాటి సురేష్, డీకొండ రవి, జిల్లా కోర్టు ఆఫీసర్ అనితవాణి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పోస్టుమాస్టర్ మృతి

పాల్వంచ క్రైం, ఆగస్టు 1 - ప్రభాతవార్త:



పాల్వచం మండలం సీతానగర్‌కాలనీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగారం కాలనీకి చెందిన పోస్టుమాస్టర్ మాన్యం దేవప్రసాద్(21) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి... నాగారం పోస్టు మాస్టర్ మాన్యం దేవప్రసాద్ స్వగృహం జగ్గయ్యపేట. వృత్తిరీత్యా గత ఏడాది కాలం నుంచి నాగారంలో పోస్టు మాస్టర్‌గా విదులు నిర్వహిస్తూ సోమవారం రాత్రి తన స్వగృహానికి వెళ్లేందుకు బైక్‌పై నాగారం నుంచి పాల్వంచ బస్టాండ్‌కు బయల్దేరాడు. మార్గమధ్యలో ఆధార్‌కార్డు మర్చిపోయి తిరిగి తెచ్చుకునేందుకు ఇందిరానగర్ కాలనీ పెట్రోల్ బంక్ సమీపంలో యూటర్న్ తీసుకొని వెళ్తూ ఉండగా సీతానగర్ (సాయిరాజ్ ట్రావెల్స్) సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతపిన డిడైవర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.

## తొలగించిన మహిళా కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:

న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పది రోజులు సమ్మె చేస్తే విధుల నుంచి తొలగించి మహిళా కార్మికులను అన్యాయం చేస్తారా అని ఏఐటీయూసీ అనుబంధ మిడ్డేమిల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి ప్రశ్నించారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ మంగళవారం కలెక్టర్, డీఈవో, ఎంఈవో, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్‌లకు వినతి పత్రాలు అందించారు. రేగళ్ల యూపీఎస్‌లో కంటెం అరుణ, కంటెం శ్రీలత, ధర్మరాజుల రమణమ్మ అనే ముగ్గురు మహిళలు మద్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్నారని, ఈ పథకం ప్రారంభం నుంచి సుమారు 22 సంవత్సరాలుగా ఎలాంటి రిమార్కు లేకుండా పనిచేస్తున్నారని, మద్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం రూ.3 వేలు చెల్లిస్తానని, ఇతర సమస్యలు పరిష్కరిస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చా హామీ అమలులో జాపనయం జరగడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరవదిక సమ్మెలు జరిగాయని, అన్ని పాఠశాలల్లో కార్మికులతో పాటు రేగళ్ల యూపీఏ పాఠశాల కార్మికులు కూడా పాల్గొన్నారన్నారు. పాఠశాలలో హెచ్ఎం సదరు కార్మికులు సమ్మెలో పాల్గొన్నారని వారిని విధుల నుంచి తొలగించి కొత్తవారిని నియమించారని, ఇది దారుణమని, వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు.



# నాగారం చెక్‌డ్యాం కొట్టుకుపోవడానికి నాసిరకం నిర్మాణాలే కారణం

- రూ.12.74 కోట్ల ప్రజాధనం వరద నీటి పాలు
- అధికారుల లాలూచీ, అధికార పార్టీ కమీషన్ల కక్కుర్తి
- కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్



*పాల్వంచ, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలంలోని నాగారం వద్ద రూ.12.74 కోట్లతో నిర్మించిన చెక్‌డ్యాం నిర్మాణ పనులు పూర్తిగా నాసిరకం మెటీరియల్‌తో నిర్మించారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో సందర్శించి నాగారం వరదల్లో కొట్టుకుపోయిన చెక్‌డ్యాంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారుల నిర్లక్ష్యం అధికార పార్టీ కమీషన్లకు కక్కుర్తి పడటం వల్లే ఇంత పెద్ద అవినీతి చోటు చేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాధనంతో నిర్మాణం చేపట్టినప్పుడు పూర్తి బాధ్యతతో వ్యవహరించాల్సింది పోయి అందిన కాడికి దోచుకుందామని ఆలోచన చేయడం వల్లే పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్‌డానయం నిర్మాణం జరిగే సమయంలో ఇరిగేషన్ అధికారులు పూర్తిగా పర్యవేక్షణ లోపించిందని, అధికార పార్టీ నాయకులు నియోజకవర్గంలో జరిగే ప్రతీ పనికి కమీషన్లు వసూలు చేయడం వల్ల నాణ్యతతో జరగాల్సిన పనులన్నీ నాసిరకంగా జరుగుతున్నాయని ఆరోపించారు. చెక్‌డ్యాం నిర్మాణంలో సదరు కాంట్రాక్టర్ ఎలాంటి పారదర్శకత పాటించలేదని, దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు చెక్‌డ్యాం కొట్టుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యంగా నాసిరకంగా నిర్మాణం చేసిన సదరు కాంట్రాక్టర్‌ను తక్షణమే బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి డ్యాం నిర్మాణానికి 20 ఎంఎం, 18 ఎంఎం రాళ్లను వాల్సి ఉండగా అలాంటిదేమీ పట్టించుకోకుండా నిర్మాణాలు చేసుకుంటే వెళ్లిపోయారన్నారు. ఈ నాసిరకం చెక్‌డ్యాం నిర్మాణం జరగడం వల్ల వరదనీరు చుట్టుపక్కల ఉన్న రైతుల పంట పొలాల్లోకి ప్రవేశించిందని, వరద ఉధృతిలో పంట పొలాలు అదే విధంగా పొలాల కోసం ఏర్పాటు చేసిన నీటిని మోటార్లు సైతం కొట్టుకుపోయాయని, వరద ప్రభావం తగ్గిన మూడు రోజులు అవుతున్నా నాగారం రైతులను పరామర్శించేందుకు అధికారులు కానీ, అధికార పార్టీ నాయకులు కానీ ఇటువైపు కన్నెత్తి చూడలేదని, తక్షణమే అధికారులు స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి రమణి, తేజావత్ కోటయ్య, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కాటబోయిన వసుంధర, సునావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## జీఎం (సీహెచ్‌పీఎస్)గా నవీన్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

*కొత్తగూడెం, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*



సింగరేణిలో జీఎం (ఈఅండ్ఎం) సీహెచ్‌పీఎస్‌గా నూతనంగా సీహెచ్ నవీన్‌కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జీఎం (ఎంపీ) సుబ్బారావు, ఏజీఎం భాస్కర్‌రెడ్డి, ఏజీఎం బీఎస్ రావు, డీజీఎం (ఎంపీ) సురేష్, ఎస్‌వోఎంలు సుమలత, సునీల్ వర్మ, ఎంపీ డిపార్ట్‌మెంట్ అధికారులు కలిసి తమ అభినందనలు తెలిపారు. సంస్థలో ఎన్నో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినందు వలన అతి ముఖ్యమైన సీహెచ్‌పీఎస్ బాధ్యతను నవీన్‌కుమార్‌కు అప్పగించడం జరిగింది. కంపెనీలో ఉత్పత్తి అయిన బొగ్గును సకాలంలో వినియోగదారులకు అందించడంలో సీహెచ్‌పీఎస్ ప్రముఖపాత్ర పోషిస్తుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

## పొంగులేటికి బైక్ ర్యాలీతో స్వాగతం పలికిన గద్దల

*పాల్వంచ, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*



పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మోటార్ సైకిళ్ల ర్యాలీతో కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షుడు, సర్పంచ్ గద్దల రమేష్ ఘన స్వాగతం పలికారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, పార్టీ ఎన్నికల కమిటీ మెంబర్‌గా తొలిసారిగా పొంగులేటి కొత్తగూడెం వచ్చిన సందర్భంగా పాల్వంచ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్లను కలిసిన జెడ్పీ వైస్ చైర్మన్

*కొత్తగూడెం, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*





జిల్లాలో అదనపు కలెక్టర్లుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారిని జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు మంగళవారం కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. స్థానికసంస్థల అదనపు కలెక్టర్‌గా మధుసూదన్‌రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా రాంబాబులు బాధ్యతలు చేపట్టారు. వారికి శాలువ కప్పి సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## 16వ వార్డులో ఉచిత వైద్య శిబిరం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం 16వ వార్డులో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఈ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. చాలా మంది ప్రజలు సరైన వైద్యం అందక, వైద్యం చేయించుకునే స్తోమత లేక చిన్న చిన్న రోగాల బారిన పడి మరణిస్తున్నారని, వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఉచితవైద్య సదుపాయం అందాలనే ఉద్దేశంతో ఈ వైద్య సేవలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శారద, సావిత్రి, శివకుమారి, ప్రశాంతిలు పాల్గొన్నారు.

**- తల్లిపాల వారోత్సవాలు :** గొల్లగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కౌన్సిలర్ రాజకుమారి పాల్గొని తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శారద, అంగన్‌వాడీ టీచర్ శివకుమారి, సావిత్రి, రాజ్యలక్ష్మీ, ప్రశాంతి, పిల్లల తల్లిదండ్రులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నష్టపోయిన వారికి న్యాయం చేయాలి

*కొత్తగూడెం, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ టెంపుల్ ముందు నుంచి ప్రగతినగర్ చివరి వరకు నిర్మాణం చేసే రోడ్డు వెడ్పులో భాగంగా ఇళ్ల కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఇంటి స్థలాలు ఇవ్వాలని, బాధితులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అధికారులు, మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. రోడ్డు వెడల్పులో భాగంగా మున్సిపల్ అధికారులు జేసీబీలతో, నరటాక్లర్లతో తమ ఇళ్లను అన్యాయంగా కూల్చి వేసుతున్నారని బాధితులు వేడుకోగా ఆయన వెంటనే పట్టణ కార్యదర్శి వై.శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, సత్యనారాయణ చారి, బొంకూరి పరమేష్‌లతో కలిసి ప్రగతినగర్ వాసులను పరామర్శించారు. వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరమేష్, జహీర్, స్వామి, యాకూబాబ, పాండు, దుర్గా, రాజమ్మ, ఒడెమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో జనసేన ఇంచార్జి పర్యటన

*సుజాతనగర్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*



నియోజకవర్గంలోని సుజాతనగర్ మండలం సీతంపేట, సీతంపేట బంజర, హరిజనవాడ, గోల్కొండ గ్రామాల్లో జనసేన ఇంచార్జి వేముల కార్తీక్ పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో ఏ కష్టం వచ్చినా జనసేన అండగా ఉంటుందని అన్నారు. కొత్తగూడెంలో జరగబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో జనసేన నుంచి పోటీ చేస్తున్నందున తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మార్గం సందీప్, చుంచుపల్లి ఆర్గనైజింగ్ సెక్రటరీ జేమ్స్, కొత్తగూడెం పట్టణ కమిటీ మెంబర్ హరీష్, దుర్గ పాల్గొన్నారు.

## రెండో విడత అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయాలి

**- టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి**

*కొత్తగూడెం, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*

ఆన్‌లైన్ చేసుకున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ రెండో విడత సమావేశం ఏర్పాటు చేసి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయాలని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్ కోరారు. మంగళవారం కలెక్టర్ ప్రియాంక ఆల ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. అక్రిడేషన్ కార్డు లేకపోవడం వల్ల కొంతమంది వర్కింగ్ జర్నలిస్టులకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, రెండో విడత సమావేశాన్ని ఏర్పాటు చేసి పెండింగ్‌లో ఉన్న కార్డులను వెంటనే అందజేయాలని కోరారు. మహ్మద్ షఫీ, వట్టికొండ రవి, చంద్ర నరసింహారావు, కాటా సత్యలు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ టీచర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించేలా కృషి చేస్తా

**-శాసనసభలో చర్చించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తా**

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**




భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో గల అంగన్‌వాడీ టీచర్ హెల్పర్స్‌లు 48 ఏళ్ళుగా చాలి చాలని వేతనంతో అవస్థలు ఎదుర్కొంటున్నారని గౌరవ వేతనం, ప్రమోషన్, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, 2016 నుండి పెండింగ్ టీఏ, డీఏలు ఇవ్వాలని, బీఎల్‌వో డ్యూటీలు రద్దు చేయాలని, మినీ అంగన్‌వాడీ సెంటర్‌లను ప్రధాన సెంటర్‌లుగా మార్చాలని, సదుపాయాల లేక శ్రమ దోపిడికి గురవుతున్నారని తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి సమస్యలు పరిష్కారించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. రానున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం కేసీఆర్‌ను కలిసి ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రమోట్ చేసే అంశం తీసుకువెళ్తానని, సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్కతో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వెర్పుల మల్లికార్జున్ మాట్లాడుతూ .. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్‌లతో శ్రమ దోపిడి గురి చేస్తూ అదనపు పనులు కేటాయిస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నోముల రాంరెడ్డి, విశ్వనాథం, శివాజీ, పూనెంనర్సమ్మ, సాధనపల్లి చిన్నారి, హేమలత, వేదభాయ్, చెల్లాయి పాప, నర్సమ్మ, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## చర్ల సిఐగా రాజగోపాల్



చర్ల ప్రభాతవార్త: చర్ల సిఐగా బి.రాజగోపాల్ నియమితులయ్యారు. ఏడూళ్ల బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ(ఎలక్షన్ కమీషన్ ఆదేశాల ప్రకారం) ఎన్నికల ప్రక్రియలో భాగంగా మూడు సంవత్సరాల పాటు ఒక దగ్గర పనిచేసిన వారికి జరిగే సాధారణ ప్రక్రియలో భాగంగా ఈ బదిలీలు జరిగింది. ఇప్పటివరకు చర్లే సిఐగా పనిచేసిన బి.అశోక్ కొత్తగూడెం డిసి ఆర్‌బి విభాగానికి బదిలీ అయ్యారు. నేడు రేపో బాధ్యతలు స్వీకరించనున్న సీఐ రాజగోపాల్ గతంలో ఇక్కడ ఎస్‌ఐగా పనిచేసారు. పంచాయతీ ఎలక్షన్ సమయంలో విధులు నిర్వహించి పలువురు మన్నలు పొందారు. ఈ ప్రాంతంలో ఆయనను సుపరిచితమే. ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వహించి అశోక్ మూడేళ్ల పాటు విధులు నిర్వహించి మావోయిస్టు కార్యకలాపాల్లో తనదైన ముద్రవేసి మావోయిస్టుల కట్టడిలో కృషి చేశారు.

# భద్రాచలం ముంపుపై క్యాబినెట్‌లో చర్చించకపోవడం దారుణం

**-సీపీయం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం ముంపుపై సోమవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో చర్చించకపోవడం దారుణమని సీపీయం భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. గోదావరి ఉధృతి సమయంలో జిల్లా మంత్రిని, అధికారులను అప్రమత్తం చేసిన ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో భద్రాచలం ముంపు పరిణామాలపై చర్చించకపోవడం సరైంది కాదని మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాచలం ముంపు ప్రమాదం ఉందని గతంలోనే సీడబ్ల్యూసీ ప్రకటించిందని, ఈ నేపథ్యంలో ఇటీవల వచ్చిన వరదలు భద్రాచలం పట్టణంలోని పలు కాలనీలతో పాటు నియోజకవర్గంలో అనేక గ్రామాలు ముంపుకు గురిచేసిందని అన్నారు. ఈ విషయం పట్ల రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించుకోవల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో చర్చించి భద్రాచలం ముంపు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మచ్చా వెంకటేశ్వర్లు కోరారు. వరదలు వచ్చిన వెంటనే జరిగిన క్యాబినెట్‌లో భద్రాచలం సమస్య పట్ల ఒక్క పరిష్కారం వస్తుందని ఆశించిన నియోజకవర్గ ప్రజల ఆశాలపై నీళ్ళు చల్లారని విమర్శించారు. జరగనున్న వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లోనైనా భద్రాచలం సమస్య పట్ల ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని లేకుండా ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 35 మంది బాలలకు రక్షణ : ఎస్పీ



కొత్తగూడెం క్రైం, ఆగస్టు 1 – ప్రభాతవార్త: జూలై ఒకటో తేదీ నుంచి 31వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ -9 ద్వారా జిల్లాలో 35 మంది బాలలను సంరక్షించినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. 35 మంది బాలల్లో 30 మంది బాలురు, 5 మంది బాలికలను గుర్తించినట్లు చెప్పారు. ఇతర రాష్ట్రానికి చెందిన 10 మంది బాలురు, ఒక బాలిక ఉన్నట్లు చెప్పారు. వ్యాపార సముదాయాల్లో, పరిశ్రమల్లో, ఇతర ప్రదేశాల్లో బాల బాలికలతో పనులు చేయిస్తున్న 28 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా సంరక్షించిన బాలబాలికలు 33 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని, బాల కార్మిక రహిత జిల్లాగా మార్చడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎవరైనా బాలబాలికలతో వెట్టిచాకిరి చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

## పెద్ద మొక్కలను రోడ్ల వెంట నాటేలా చర్యలు తీసుకోవాలి



చుంచుపల్లి, ఆగస్టు 1 – ప్రభాతవార్త: పెద్దపెద్ద మొక్కలను అవెన్యూ ప్లాంటేషన్‌లో రోడ్ల పక్కనే నాటే విధంగా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు సూచించారు. మంగళవారం మండలంలోని వెంకటేశ్వర కాలనీ, బాబూక్యాంప్ పంచాయతీల్లో ఉన్న నర్సరీలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఇంటింటికీ ఆరు మొక్కలు పంపిణీ రిజిస్టర్‌లో నమోదు చేయాలని చెప్పారు. జామ, మునగ, సీతాఫలం, ఫెల్డోఫోరం, రైన్ ట్రీ మొక్కలను పరిశీలించారు. పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారుల్లో రోడ్ల వెంట పక్కన ఖాళీ స్థలాల్లో ఎత్తుగా ఉన్న మొక్కలు నాటాలని సూచించారు. ఏపీవో రఘుపతి, ఈసీ నాగరాజు పాల్గొన్నారు.

## సున్నంబట్టి గ్రామంలో వైద్యశిబిరం

**-సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల గోదావరి వరదలకు ముంపు గురైన గ్రామం సున్నంబట్టిలో మంగళవారం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది ఇంటింటికి తిరుగుతూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్యశిభిరంలో డా.పుల్లారెడ్డి ప్రజలతో మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ నీటిని వేడి చేసి చల్లార్చి త్రాగాలని, నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందే అవకాశం నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ దోమ తెరలను వినియోగించుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ వైద్యశిభిరంలో 35 మందికి చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జ్వరం ఉన్న ఒకరికి రక్తపూతను సేకరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.వీ.శ్యామలత, సూపర్‌వైజర్ సాగర్, హెల్త్ అసిస్టెంట్ ధర్మయ్య, ఆశావర్కర్ సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వరదకు శాశ్వత పరిష్కారం

**-మంత్రి పువ్వాడ, సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంత ప్రజల కలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేసిందని, ఖమ్మం ఎమ్మెల్యే, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక కృషి ఫలితంగా బాధితుల చిరకాల కోరిక, ఎలాంటి ప్రణ నష్టం, ఆస్తి నష్టం, కలుగకుండా ఆర్‌సీసీ కాంక్రీట్ వాల్ నిర్మించడం ద్వారా అందరికీ మేలు జరుగుతుందని సంకల్పించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అభ్యర్ధన ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా పూర్తి అయిందని, మున్నేరుకు రెండు వైపులా ఆర్‌సీసీ కాంక్రీట్ వాల్ నిర్మాణంతో ఈ సమస్యకు శాశ్వత ఫలితం ఉంటుందని, కరకట్ట నిర్మాణ చేపడితే చాలా మంది ఇల్లు కోల్పోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్‌కి స్థానికి పరిస్థితులను ముఖ్యమంత్రి కేసీఆర్‌కి క్షుణ్ణంగా నివేదించిన దరిమిలా మంత్రి ఆలోచనతో సంతృప్తి చెందిన సీఎం కేసీఆర్ తక్షణమే రూ.150కోట్లు మంజూరు చేయడం పట్ల యావత్ ఖమ్మం జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందుకు కృతజ్ఞతగా బీఆర్ఎస్ నగర పార్టీ ఆధ్వర్యంలో మున్నూరు నది ఒడ్డున గల బతుకమ్మ ఘాట్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కి నిర్వహించిన క్షీరాభిషేకం కార్యేక్రమంలో మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు, ఖమ్మం నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జై కేసీఆర్, జై పువ్వాడ అంటు పెద్ద ఎత్తున నినాదించారు.






## శిధిలావస్థలో ఉన్న భవనాల తొలగింపు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



నగరంలో శిధిల భవనాల తొలగింపు ప్రక్రియ సాగుతుంది. తాజాగా రిక్కాబజార్ సెంటర్‌లో శిధిల గృహాలను తొలగించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నగరంలోని 25వ డివిజన్‌లో ఇక శిధిలమైన పెంకిటిల్లు పైకప్పు కూలి మమిళల తలకు గాయాలయ్యాయి. కురిసిన వర్షాలకు శిధిలమైన నివాసాలు నాని, కూలుతయానే ఉద్దేశ్యంతో నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి శిధిల భవనాలను కూల్చి వేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై సమీక్షా సమావేశం నిర్వహించి, నగరంలో ఉన్న శిధిల భవనాల వివరాలను సేకరించారు. కాగా మున్నేరు వరదలకు పాత ఇళ్లు కూలిపోవడంతో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ కూడా శిధిల భవనాల తొలగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆ మేరకు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు నగరంలో శిధిల భవనాల తొలగింపు ప్రక్రియ ప్రారంభించారు.

**-నగరంలో 30 శిథిల భవనాలు**

గతంలో సుమారు 70 వరకు శిధిల భవనాలకు తొలగించగా, ప్రస్తుతం ఇంకా 30 శిధిల భవనాలు ఉన్నట్లుగా టౌన్ ప్లానింగ్ అధికారులు గుర్తించారు. వాటిలో భవనాలే కాకుండా పెంకుటిళ్లు కూడా ఉన్నాయి. ప్రస్తుతం 5 భవనాలను తొలగించగా, మిగిలిన 25 శిధిలావస్థలో ఉన్న భవనాలు, పెంకుటిళ్లను దశలవారీగా తొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఇప్పటికే ఆయా నివాసాల యజమానులకు నోటీసులు ఇచ్చారు. కాగా పాత బస్టాండ్ వద్ద నగర పాలక సంస్థకు చెందిన 24 దుకాణాల సమాదాయం ఉంది. ఈ సమదాయం కూడా పాత భవనం కావడంతో ప్రస్తుతం పై అంతస్థును తొలగించారు.



## ప్రతిష్టాత్మక ఐబీఎం కంపెనీతో శ్రీ చైతన్య పరస్పర అవగాహన ఒప్పందం

ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 1, ప్రభాతవార్త ః

కిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఖమ్మం శ్రీ చైతన్య ఇనిస్ట్టిట్యూట్ ఆప్ టెక్నాలజీ అండ్ రిసెర్స్‌గా రూపాంతరం చెందిన సంగతి తెలిసింది. ఈ క్రమంలో ఖమ్మం చైతన్య యాజమాన్యం అంతర్జాతీయ స్దాయిలో ఖ్యాతి గాంచిన కార్పొరేట్ కంపెనీలతో వరుసగా అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంటూ ఇంజీనిరింగ్ విద్యార్ధులకు గుణాత్మకమైన విద్యతో పాటు అత్యధిక స్దాయి వేతనాలను సాదించే దిశగా ప్రోగ్రామ్‌ను రూపొందిస్తోంది. మంగళవారం పొన్నెకల్లులోని కిట్స్ శ్రీ చైతన్య క్యాంపస్‌లో ప్రపంచంలోనే అతి పెద్దదైన ఐబీఎం కంపెనీతో అవగాహన ఒప్పందం చేసుకొన్నారు. ఐబీఎం కంపెనీ ప్రతినిదులు మదు, బాలగంగాదర్ సమక్షంలో శ్రీ చైతన్య ఖమ్మం ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, మల్లెంపాటి శ్రీవిద్య, సీఈవో శ్రీనివాస్, పుట్ట ప్రిన్సిపాల్ డా॥ కృష్ణమూర్తి, హెచ్‌వోడి అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ సందర్బంగా ఛైర్మన్ మల్లెంపాటి శ్రీదర్ మాట్లాడుతూ... స్కూల్, కాలేజి విద్యారంగంలో మాదిరిగానే ఇంజనీరింగ్ విద్యారంగంలోనూ అగ్రస్దానానికి వచ్చే క్రమంలో ఐబిఎంతో విద్యా ఒప్పందం మొదటిదన్నారు. ఖమ్మం పరిసర ప్రాంత విద్యార్ధులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య అభిలాసించారు.

# 4న చలో హైదరాబాద్



**: ఐఎఫ్‌టియు**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో 162 మున్సిపాలిటీలలో దాదాపు 65 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు భద్రత లేని జీవితాలతో పనిచేస్తున్నారని, గత ఎన్నికల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాన్ని పర్మినెంట్ చేయాలని ఆగస్టు 4న ఐఎఫ్టఇయు ఆధ్వర్యంలో ఇందిరా పార్కులో జరుగు కార్మిక గర్జన సభకు పెద్ద ఎత్తున కదిలి రావాలని ఐఎఫ్టఇయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో జి.రామయ్య మాట్లాడుతూ.. గత ఎన్నికల సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులందరినీ పరిమినెంట్ చేస్తానని 9 సంవత్సరాలు దాటిన అతి గతి లేదని , సమాన పనికి సమాన వేతనం ఇవాల్లని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చి సంవత్సరాలు దాటిన పాలకులకు న్యాయవ్యవస్థపై ఉన్న గౌరవం ఇందుకు నిదర్శనమని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కే.శ్రీనివాస్, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు జిట్టి గురవయ్య, దున్న గురవయ్య, వెంకన్న, దేవా బాబురావు, వెంకట్ నారాయణ, బాబు, నాగరాజు, సావిత్రి, శేఖర్, లాభన్ పాల్గొన్నారు.

## సామాజిక సేవలో సూపర్‌స్టార్ సేన

**9న హీరో మహేష్ జన్మదిన వేడుకలు**
**వారం రోజుల పాటు సేవా కార్యక్రమాలు**
**సూపర్‌స్టార్ కృష్ణ మహేష్ సేన జిల్లా నేతలు వెంకటేశ్వర్లు, రంగారావు**



ఖమ్మం, ఆగస్టు 1, ప్రభాతవార్త ః ఈ నెల 9న సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు సేన ఆద్వర్యంలో హీరో మహేష్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని వారం రోజుల పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సూపర్‌స్టార్ కృష్ణ మహేష్ సేన జిల్లా గౌరవాధ్యక్షులు తోట రంగారావు, జిల్లా అధ్యక్షులు అప్పని వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తోట రంగారావు, అప్పని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... గత 40సంవత్సరాలుగా సూపర్‌స్టార్ కృష్ణ మహేష్ సేన ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పలు రసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఆగస్టు 9న హీరో మహేష్‌బాబు పుట్టినరోజు సందర్బంగా నేటి నుండి వారం రోజుల పాటుపలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 5న బుర్రిపాలెంలో జరుగు సూపర్‌స్టార్ కృష్ణ కాంస్య విగ్రహ ఏర్పాటు కార్యక్రమానికి తమతో పాటు జిల్లా నుండి అభిమానులు పాల్గొనాలని కోరారు. ఆగస్టు 8న ఖమ్మం వర్తక సంఘ భవనంలో పెద మహిళలకు చీరలు పంపిణీ, మొక్కలు నాటడం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 9న మహేష్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్‌తో పాటు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మహేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని అబిమాలనులకు ఉచిత ప్రమాద భీమా సౌకార్యన్ని కల్పిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఖమ్మం నగర అద్యక్షులు మునగాల బాలు, గౌరవ అద్యక్షుడు నాగార్జునపు బ్రహ్మం, ఎన్ వెంకన్న, సట్టు సత్యనారాయణ, పెరమాళ్ళపల్లి వీరబాబు, ఊటుకూరి వెంకటేశ్వరరావు, కందుకూరి అశోక్, పులిపాటి సంపత్, బుర్రి మోహన్‌రావు, నల్లబల్లి గౌతమ్, మర్రి శివ, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన సాధుల సారంగపాణి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీగా సాధుల సారంగపాణి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ విష్ణు ఎన్.వారియర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఏసీపీల బదిలీలో భాగంగా డీజీపీ కార్యాలయంలో వెయిటింట్‌లో ఉన్న సారంగపాణిని ట్రాఫిక్ ఏసీపీగా నియమిస్తూ డీజీపీ అంజనీకుమార్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.




## పెదవాగుకు బ్రిడ్జికి మరమత్తులు చేపట్టండి

**డా.చందా సంతోష్‌కుమార్**

కరకగూడెం,ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కాంగ్రెస్‌పార్టీ మండల అద్యక్షులు సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్‌తో కలిసి టీపీసీసీ సభ్యులు డా.చందా సంతోష్‌కుమార్ మంగళవారం మండలంలో పర్యటించి వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటివల కురిసిన వర్షాలకు వరదలు వచ్చి చాలామంది ఇళ్లు నీటమునిగి నిరాశ్రులయ్యారు.చాలా టోట్లలో రహదారులు కోతకుగురియ్యాయని.ఇందులో భాగంగానే కరకగూడెం,చిరుమల్ల గ్రామాల మద్యలోగల పెదవాగు వద్ద ప్రధానరహదారి కోతకుగురై బ్రిడ్జికి ఇరువైపుల తెగిపోయి వారం రోజులుగా రాకపోకలు నిలిపోయాయని ఇప్పటివరుకు స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు పట్టించుకోవడం లేదని దీన్ని కాంగ్రెస్‌పార్టీ ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఈ రహదారికి అనుసందానమై ఉన్న 8 గ్రామాల ప్రజలు,విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ప్రతినిధులు కనీసం తాత్కాలిక మరుత్తులు కూడా చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా త్రినిదులు,అధికారులు స్పదించి వరదబాధితులకు తక్షణసాహాయం అందించాలని,అలాగే కోతకు గురిఅయిన బ్రిడ్జిలను,రోడ్లను,చెరువులకు వెంటనే మరమత్తులు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాగబండి వెంకటేశ్వర్లు,యర్రా సురేష్,వజ్జా మహేష్,తధితరులు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాలకు కాంట్రాక్టు కార్మికులు సిద్ధం కావాలి

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 1 - ప్రభాతవార్త:*

పర్మినెంట్, వేతనాల పెరుగుదల, కార్మిక చట్టాలు ఒప్పందం అమలుకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఎస్‌సీకేఎస్ రాష్ట్ర మహాసభలు పిలుపునిచ్చాయి. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా దూలం శ్రీనివాస్, బి.మధులు ఎన్నికయ్యారు. గత నెల 29, 30 తేదీల్లో కొత్తగూడెంలో జరిగిన సింగరేణి కాంట్రాక్టు కార్మికఉల సంఘం సీఐటీయూ రాష్ట్ర 6వ మహాసభ డిమాండ్ చేసిందని, వీటి అమలు కోసం కాంట్రాక్టు కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ తీర్మానంతో పాటు కుటుంబ సభ్యులకు వైదనయం, జీవో 22 అమలు, కేటగిరి ఆధారంగా వేతనాలు, తదితర కాంట్రాక్టు కార్మికులకు సంబంధించినవి 13 తీర్మానాలు చేసి ఆమోదించినట్లు చెప్పారు.

## ఎమ్మెల్యే గండ్రకు హోంగార్డుల వినతి

*భూపాలపల్లి, జూలై 1 ప్రభాతవార్త:*

పోలీస్‌శాఖలో విధులు నిర్వహిస్తున్న తమను ప్రభుత్వంపర్మినెంట్ చేయాలని కోరుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. మంగళవారం మంజూర్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. పోలీస్ కానిస్టేబుళ్ల మాదిరిగానే తాము కూడా విధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చొరువ చూపి పర్మినెంట్ అయ్యేలా చూడాలని కోరారు. ఆరోగ్య భద్రతా, ఉద్యోగ భద్రతా, పర్మినెంట్ బెనిఫిట్స్‌లాంటివి ఏమీ అందకుండా అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో హోంగార్డులు ముత్యాల మొగిళి, బొజ్జపల్లి శంకర్, సీతారాంనాయక్, మల్లేష్, కుమార్, కిరణ్, వెంకటేష్, రాజేందర్, తిరుపతిరెడ్డి, సారయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సొమ్ము దొంగలపాలు

**-మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం**

**సంవత్సరం గడిచిన షెడ్డులోనే**

**చెత్త ట్రాక్టర్లు**

**-మున్సిపాలిటీలో ట్రాక్టర్ల**

**మరమ్మతులకు డబ్బులు లేవా..**

*మణుగూరు రూరల్,ఆగస్టు 01 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంతో.. ప్రజల సొమ్ము దొంగలపాలు అవుతుందని చెప్పాలి. గత సంవత్సరం మణుగూరు మున్సిపాలిటీకి చెందిన రెండు చెత్త సేకరించే ఆటోలు,ఒక టాటా ఏసి ఆటో మాయం అని ప్రభాతవార్త పత్రికలో కథనాలు వచ్చిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు.. రెండు రోజుల తర్వాత గుట్టు చప్పుడు కాకుండా ఇంజన్,టైర్లు,స్పేర్ పార్ట్స్ ఏమిలేని టాటా ఏసిని వేరే వాహనంతో షెడ్డు నుండి లాక్కొని వచ్చి కార్యాలయంలో పడవేసి చేతులు దులుపుకున్నారు. మరో రెండు చెత్త ఆటోలు మాత్రం దొంగలపాలు అయ్యాయి. అశ్వాపురంలోని ఓ పాత ఇనుము దుకాణానికి వేసినట్లు సమాచారం. ఇది ఇలా ఉంటే ప్రస్తుతం మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లోని ఓ ట్రాక్టర్ షెడ్డులో గత సంవత్సరం నుండి మున్సిపాలిటీకి చెందిన రెండు చెత్త ట్రాక్టర్లు రూ.8లక్షలు విలువ గల ట్రాక్టర్లు మరమ్మతులకు ఇచ్చి నేటి వరకు మున్సిపల్ అధికారులు తీసుకొని పోకపోవడంతో ఎండకు



ఎండుతూ..వర్షానికి తడుస్తూ తుప్పుపడుతున్నాయి. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు,సిబ్బందికి చెప్పిన ట్రాక్టర్ల రిపేరుకు డబ్బులు లేవని చెబుతున్నారన్నారు. కనీసం షెడ్డులో నుండి ట్రాక్టర్లను తీసుకు వెళ్లమని చెప్పిన పట్టించుకోవడం లేదని షెడ్డు నిరా హకులు (మెకానిక్) తెలిపారు. మణుగూరు మున్సిపాలిటీ అధికారులు పన్నుల రూపంలో ప్రజల సొమ్ములను ముక్కు పిండి వసూలు చేస్తూ..లక్షలు వెచ్చించి కొన్న చెత్తవాహనాలను చిన్నపాటి మైనర్ రిపేర్లకు నిలిపి వేస్తూ ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఉన్న వాహనాలోని విడిభాగాలను మాయం అవుతున్నట్లు సమాచారం. ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే రేగాకాంతారావు మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా నిధులు మంజూరు చేయించి,మౌలిక వసతులు కల్పిస్తున్న మున్సిపాలిటీ అధికారుల తీరుమాత్రం మారడం లేదు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు,నూతనంగా భాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమీషనర్ పట్టించుకోవాలని స్థానిక ప్రజలు,ప్రజా సంఘాలు కోరుతున్నారు.

## సింగరేణి కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

**-మణుగూరు ఏరియా జీఎంకు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1:*



సింగరేణి కళాకారుల సమస్యలు పరిష్కరించాలని, సింగరేణి కళాకారులను ప్రోత్సహించాలని కోరుతూ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అదే విధంగా ఏరియా కార్మిక సంఘాల నాయకులు వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక అధ్యక్షులు ఎ.సురేందర్, పి.నర్సయ్య, పవన్‌కుమార్, డేవిడ్‌రాజ్, ఎండీ హబీబ్, డి.వెంకటరత్నం, శ్రీనివాస్, శంకర్, రాజ్‌కుమార్, కార్తిక్, సుమన్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి క్షీరాభిషేకం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1:*

మణుగూరు ఆర్టీసీ డిపో టి.స్వామి ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఆర్టీసీ ఉద్యోగులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆనందంతో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం డిపో మేనేజర్ స్వామి మాట్లాడుతూ ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారని అన్నారు. రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షనీయం అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ కనకదుర్గ, హెడ్‌కానిస్టేబుల్ పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఇలందలో నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు మంగళవారం జరిగాయి. డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, టీపీసీసీ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో భారీ చేరికలు జరిగాయి. రేవంత్‌రెడ్డి హాత్‌సే హాత్ జోడో, భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో కాంగ్రెస్‌కు నూతన ఉత్తేజం వచ్చింది. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య మాట్లాడుతూ జిల్లాలో నీతి నిబద్ధత కలిగిన నాయకులపై పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. ఇల్లెందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలపై ఎమ్మెల్యే అవాకులు చవాకులు పేలితే మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. టీపీసీసీ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రుణం తీర్చుకోవాలంటే రాష్ట్రంలోకి అధికారంలోకి తీసుకురావాలని, గ్రూపులు, వర్గాలకు తావులేకుండా పనిచేయాలన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం, అసెంబ్లీకి ఉమ్మడి జిల్లా నుంచి పదికి పది మంది అసెంబ్లీలో అడుగు పెడుతున్నారని ఏ సందేహం లేదన్నారు. హామీలు నెరవేర్చకుండా ప్రజలను తపుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో టేకులపల్లి మండలానికి చెందిన సర్పంచులు బోడా సరిత (టేకులపల్లి), బోడ నిరోషా (గోల్యాతండా), యదళ్లపల్లి బాబు (బేతంపూడి), కోరం ఉమ (కోయగూడెం), మోకాళ్ల రమాదేవి (కుంటల్ల), అజ్మీర బుజ్జి (సులానగర్), ఊకె నర్సమ్మ (తడికలపూడి), మాడె మధు (మేళ్లమడుగు), భట్టు బాయమ్మ (శంభునిగూడెం), ఎంపీటీసీలు ఉండేటి ప్రసాద్ వైస్ ఎంపీపీ (సులానగర్), బానోత్ పూర్ణ (బేతంపూడి), బానోత్ సరోజ (పెగళ్లపాడు), బానోత్ మౌనిక (తడికలపూడి), చింత శాంతకుమారి (కొప్పురాయి), పూనెం స్వప్న (కిష్టారం), భూక్య శంకర్ (బిల్లుడుతండా), ఊకె రామకృష్ణ (బద్దుతండా), మాజీ సర్పంచులు కోరం సురేందర్ (కోయగూడెం), బానోత్ భద్రు (బేతంపూడి), బానోత్ శంకర్ (తడికలపూడి), కుంజా వీరభద్రం (బోడు), మాజీ ఎంపీటీసీలు లకావత్ శ్రీనివాస్ (తడికలపూడి), పెరుగు సత్యనారాయణ (కోయగూడెం), చింతల సురేష్ (గొల్లపల్లి), ఉపసర్పంచులు ఎరిపోతు సురేష్ (కుంటల్ల), మూతి కృష్ణయ్య (తావుర్యాతండా), మాజీ పీఏసీఎస్ డైరెక్టర్లు గంగారపు కోటేశ్వరరావు, తేజావత్ మంగీలాల్‌లు ఉన్నారు. వీరితో పాటు ఇల్లెందు మండలం, ఇల్లెందు పట్టణానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి మూడు రంగుల కండువా కప్పుకున్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, కార్యకర్తలకు అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కరెంటాపీస్ నుంచి జేకే కాలనీ వరకు మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించి, జిల్లా పరిషత్ ఛైర్మన్ క్యాంపు కార్యాలయం వద్ద చేరికలు చేశారు. డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, టీపీసీసీ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, తూళ్లూరి బ్రహ్మయ్య, భూక్యా ధల్‌సింగ్‌నాయక్, డాక్టర్ రామచంద్రనాయక్, డాక్టర్ జి.రవి పాల్గొనగా, 56 మంది సర్పంచులు, 26 ఎంపీటీసీలతో పాటు రెండు వేల కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.. : ఎమ్మెల్యే



**ఇల్లెందు, ప్రభాతవార్త :** కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. మంగళవారం ప్రపంచ టీఎడీపీ ఆటో యూనియన్ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లెందు పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద యూనియన్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ముందుగా ప్రపంచ ఆటో యూనియన్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కరోనా భారిన పడి మృతి చెందిన ఆటో యూనియన్ కార్మికుల కొరకు స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆటో యూనియన్ సభ్యులకు ఏ చిన్న కష్టం వచ్చినా పెద్ద దిక్కుగా ఎమ్మెల్యే వెంటనే ఉండి పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే సమక్షంలో ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ లైసెన్సు కలిగి ఉండాలని వంద మందికి లైసెన్స్ ఇప్పిస్తామని ఛైర్మన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇల్లెందు పట్టణ ప్రజాప్రతినిధులు, ఆటో టీఎడీపీ యూనియన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు మంగళవారం క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు 1975 నుంచి ఐసీడీఎస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నారని, వీరిని మాతా శిశు సంక్షేమం కొరకు నియమించారని, నేటికి వారికి హెల్త్, రెవిన్యూ మండల డెవలప్‌మెంట్, ఎలక్షన్ కమీషన్ తదితర డిపార్ట్‌మెంట్లలో అధనంగా విధులు చేయిస్తూ శ్రమదోపిడికి గురిచేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం 14 రకాల రికార్డులు, ఆన్‌లైన్ సేవలు, బిఎల్‌వో డ్యూటీలు నిర్వహిస్తున్న వీరి వేతనాలు మాత్రం ప్రభుత్వం టీచర్లకు రూ.13,500, హెల్పర్లకు రూ.7,800 మాత్రమే ఇస్తుందని, కుటుంబ పోషన భారమైందని, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోతుంటే వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వారిని ఉద్యోగులుగా గుర్తించి, ఇతర ప్రభుత్వ శాఖల్లో పదోన్నతులు కల్పించాలన్నారు. సర్వీసు సీనియారిటీని బట్టి గ్రేడ్-2 సూపర్‌వైజర్లుగా నియమించాలని, ఉద్యోగ విరమణ చేసిన వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని, బీమా సౌకర్యం కల్పించి రూ.10 లక్షలు కల్పించాలని, దహన సంస్కారాలకు రూ.30 వేలు ఇవ్వాలని తెలిపారు. మరికొన్ని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఎల్ఏకు అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు మమత, ఇందిర, నర్సుబాయి, వసంత, నాగలక్ష్మి, లక్ష్మి, మణి, శారద, శాంతకుమారి, సీపీఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షుడు జంగపల్లి మోజెస్, సహాయ కార్యదర్శి షేక్ షంషుద్దీన్, షేక్ వలి పాల్గొన్నారు.

## పట్టణంలో పర్యటించిన మడత



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ మంగళవారం పర్యటించారు. కూరగాయల మార్కెట్, ఆమ్ బజార్‌లలో వ్యాపారులను పలకరించారు. తమ అభిమాన నాయకుడు రావడంతో వ్యాపారులు కరచాలనం చేస్తూ, ఆప్యాయంగా అలింగనం చేసుకున్నారు. పట్టణంలో తన హయాంలోనే రూ.120 కోట్ల నిధులతో అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాల్లో మడత ఎవరికి మద్దతు ఇస్తే మార్కెట్ వ్యాపారులంతా ఆయనకే మద్దతు ఇస్తామంటూ భరోసా ఇచ్చారు. ఇల్లెందు కూరగాయల మార్కెట్లో తక్కువ ధరలకు కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులను మడత వెంకట్‌గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యాపారులు ఎస్‌కె గౌస్, నారాయణ, నాగేశ్వరరావు, భాస్కర్, విక్కి, వెంకట్, గోపి, శ్రీహరి, మామిడి శివకుమార్, కమల్‌కోరి, స్వామి, కోటగిరి రాజేందర్, కోడి రాజేందర్, మునాఫ్, శేషు, యశ్వంత్ పాల్గొన్నారు.

## రెండో వార్డులో హెల్త్ క్యాంపు

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**



ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో మంగళ వారం హెల్త్ క్యాంపు నిర్వహిం చారు. డెంగ్యూ, టైఫాయిడ్, మొదలైన జబ్బులు వస్తున్న కారణంగా హెల్త్ క్యాంపు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ మానస, ఆశా వర్కర్ ఉమా, అరుణ్‌కుమార్, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు విరాళాల సేకరణ



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ తుఫాను వర్షంతో నష్టపోయిన ప్రజల సహాయ కొరకు న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఇల్లెందు మండల పరిధిలోని ముకుందాపురంలో మంగళవారం విరాళాలు, నిత్యావసర వస్తువులు, బట్టలను సేకరించారు. కార్యక్రమంలో న్యూడెక్రసీ జిల్లా నాయకులు యాకన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, నాయకులు బొగ్గారపు వెంకన్న, గంగారపు కోటయ్య పాల్గొన్నారు.

## సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

**మరిపెడ, ఆగస్టు 01, ప్రభాతవార్త :** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశమందిరంలో ఎంపిపి అరుణరాంబాబు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు మూడునెలల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. గత వారం రోజులుగా భారీ వర్షాలు కురువడంతో మారుమూల గ్రామాలతోపాటు గిరిజన తండాలలో సీజనల్ వ్యాదులు సోకకుండా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. మండల అధికారులందరు స్థానికంగా ఉంటూ ప్రజలకు సేవ చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికి అందేవిధంగా చూసే బాధ్యత ఆయా గ్రామ కార్యదర్శులదే అన్నారు.




## ఇల్లెందు ఏరియాలో వంద శాతం బొగ్గు ఉత్పత్తి - విలేకరుల సమావేశంలో జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలో జూలై నెలలో వంద శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ వెల్లడించారు. మంగళవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలై నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి2.13 లక్షల టన్నుల లక్ష్యం కాగా, 2.14 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి వంద శాతంలో నిలిచిందన్నారు. 1.01 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.21 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్‌సీహెచ్‌పి ద్వారా 0.92 లక్షల టన్నులు మొత్తం 2.14 లక్షల టన్నుల బొగ్గును బట్వాడా చేశామని జీఎం తెలిపారు. జూలై నెలలో 28 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామని వివరించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల అధికారులు, ఉద్యోగులు, సూపర్‌వైజర్లను జీఎం ప్రత్యేకంగా అభినందించారు. విలేకరుల సమవేశంలో ఏరియా రక్షణాధికారి వంజాల శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్‌ను కలిసిన జీఎం

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.రాంబాబును సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మంగళ వారం మర్యాధ పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థ ఇల్లెందు ఏరియాలోని గనుల వివరాలు, బొగ్గు ఉత్పత్తి వివరాలు, నూతన జేకే ఓసీ విస్తరణ పనులను జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో ఎస్టేట్ అధికారులు మహేష్, శివకుమార్ ఉన్నారు.

## హరిహర క్షేత్రంలో అధిక శ్రావణ పౌర్ణమి పూజలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణం జేకే కాలనీలోని శ్రీ హరిహర క్షేత్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అధిక శ్రావణ పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమానికి పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ నిర్వహణ అధికారి బి.సూర్యప్రకాశరావు, డైరెక్టర్ దీకొండ నాగరాజు, తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఖమ్మం జిల్లా ఇల్లెందు డివిజన్ గాయత్రి పరివార్ సతీష్ ఖండేల్వాల్, కొత్తగూడెం నివాసి రమాదేవి, దేవాలయ సిబ్బంది పెద్దినేని రామకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణంలోని సివిల్ లైన్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున బుధవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్తు శాఖ ఏఈ తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రైటర్ బస్తీ, 21 పిట్, ఇల్లెందులపాడు, సత్యనారాయణపురం, బొల్లినగర్, 24 ఏరియా, సబ్‌జైల్ బస్తీ, స్టేట్‌పేట్, కొత్త బస్టాండ్ నుంచి బుగ్గవాగు వరకు, ఎల్లన్న గ్రౌండ్ ఏరియాలో విద్యుత్తు సరఫరా నిలిపి వేయనున్నట్లు వినియోగదారులు సహకరించాలని ఏఈ తెలిపారు.

## ఎమ్మెల్యే మెచ్చాను కలిసిన సిఐ కరుణాకర్

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే స్వగ్రామం తాటిసుబ్బన్నగూడెం వెళ్ళిన సిఐ మెచ్చాకు పుష్పగుచ్ఛం అందజేయగా ఎమ్మెల్యే ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## తహశీల్దార్ విల్సన్ బదిలీ

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త:*

తెలంగాణ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మంగళవారం పలు మండలాల్లో పనిచేస్తున్న తహశీల్దార్‌లు బదిలీ కాబడ్డారు. ఈ నేపధ్యంలో అశ్వారావుపేట తహశీల్దార్ లూథరన్ విల్సన్ బదిలీ అయ్యారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఉన్నతాధికారులు విల్సన్‌ను ఖమ్మంకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో నూతన తహశీల్దార్‌ను అధికారులు కేటాయించాల్సి ఉంది.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



*దమ్మపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త:*

అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ కోరారు. మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి మండలంలోని తాటిసుబ్బన్నగూడెంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు స్వగృహానికి వెళ్ళి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీలు 48ఏళ్ళుగా చాలి చాలని వేతనం పొందుతూ ప్రమోషన్స్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ 2016 నుండి పెండింగ్ టిఎ, డిఎలు ఇవ్వాలని, బిఎల్‌ఓ డ్యూటీలు రద్దు చేయాలని, మినీ అంగన్‌వాడీలను మెయిన్ సెంటర్‌లుగా మార్చాలని కోరారు. ఈ విషయాలపై ముఖ్యమంత్రి కెసిఆర్‌తో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రమోట్ చేసే అంశాన్ని తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ళమూడి శివకృష్ణ, సంకుపాక ధర్మ, విజయ, భారతి, రమాదేవి, అరుణ, శ్రీలత, మాధవి, సావిత్రి, నూర్జన్ పాల్గొన్నారు.

## 27వ రోజుకు చేరిన జిపి కార్మికుల నిరవధిక సమ్మె

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్మికులకు భోజనాలు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త:*

పలు డిమాండ్‌ల సాధనకై రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 27వ రోజుకు చేరుకుంది. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో చేపట్టిన సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి వారికి మద్దతు తెలిపారు. మధ్యాహ్నం కార్మికులకు పార్టీ తరపున భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు ఇన్నిరోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ, ఎంపిటిసిలు వేముల భారతి, వగ్గెల అనసూర్య, సత్యవరపు తిరుమల, వేముల ప్రతాప్, పలగాని సుబ్బారావు, బషీర్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యులు నిబంధనలు పాటించాలి



*దమ్మపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త:*

గ్రామీణ వైద్యులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని దమ్మపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి మణిదీప్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఆర్ఎంపిలు, పిఎంపిలు, ల్యాబ్ టెక్నీషియన్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గ్రామీణ వైద్యులు చికిత్సలు ఏ మేరకు నిర్వహించాలి, ల్యాబ్‌టెస్ట్‌లపై సూచనలు చేశారు. అలాగే మితిమీరిన యాంటిబయోటిక్‌లకు వాడించరాదని తెలిపారు. గ్రామీణ వైద్యులు ప్రభుత్వ వైద్యులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామారావు, ఎండి వాహబ్ పలువురు ఆర్ఎంపిలు పాల్గొన్నారు.

## నందిపాడులో తల్లిపాల వారోత్సవాలు




*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 1 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నందిపాడులో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. నందిపాడు అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ వీరాస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు దేవుడు ఇచ్చిన వరమని అవి ఎంతో ఆరోగ్యకరమైనవి అని అన్నారు. కావున పుట్టిన బిడ్డకు తప్పకుండా ముర్రిపాలు ఇవ్వాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్‌లు గర్భిణీలకు, బాలింతలకు పాలు పట్టించే విధానం, దాని వలన ఉపయోగాలను వివరించారు. నేటి నుండి ఈనెల 7వ తేదీ వరకూ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అలివేణి, అంగన్‌వాడీ టీచర్‌లు జోగమ్మ, నాగమణి, జ్యోతి, ఆశ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ డిగ్రీ కళాశాలలో హెల్త్ క్యాంప్



*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని గుమ్మడవల్లి పిహెచ్‌సి ఆధ్వర్యంలో పెదవాగు ప్రాజెక్టు ఆశ్రమ గిరిజన డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారిని ఆధ్వర్యంలో పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 65 మందికి పరీక్షలు చేయగా ఐదుగురికి జ్వరం ఉండటంతో ఆర్‌డిటి కిట్ ద్వారా పరీక్షలు చేశారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య సలహాలు అందజేశారు. అనంతరం డ్రైడే కార్యక్రమంలో భాగంగా పిహెచ్‌సి పరిధిలోని నారాయణపురం కాలనీ, రామన్నగూడెం గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. జ్వరపీడితుల వద్ద రక్తనమూనాలు సేకరించారు. అదే విదంగా గృహ సందర్శన చేసి మురికి నీటి నిల్వలు లేకుండా చేపట్టే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య సిబ్బంది ప్రజలకు సూచించారు.




## జిల్లా అథ్లెటిక్స్ ప్రారంభం



*దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 31, ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ దమ్మపేట పాఠశాల గ్రౌండ్‌లో ప్రిన్సిపల్ గన్యానాయక్,దమ్మపేట ఎస్ఐ రవికుమార్‌లు జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ జిలా అథ్లెటిక్స్ ఎంపికలకు జిల్లా నలుమూల సుమారు 200 మంది క్రీడా కారులు హాజరైయ్యారని తెలిపారు. ఆటలతో పాటు చదువులో కూడా రాణించినప్పుడు ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. ఎస్ఐ రవి కుమార్‌మాట్లాడుతూ అథ్లెటిక్స్‌లో రాణించడం ద్వారా పోలీస్ ఉద్యోగాలకు కూడా ఎంపిక అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె. మహిదర్, కోచ్‌లు పాము నాగేందర్, దుంపల మల్లిఖార్జున , సందనా కోరి, బానోత్ నరేష్, దుర్గా ప్రసాద్‌లు ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ సెక్రటరీ వెంకట నారాయణ, ఆర్చరీ కోచ్ ప్రసాద్,, అథ్లెటిక్ కోచ్ కృష్ణల ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. ఈ ఎ ంపికలలో ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల 7వ తేదీన హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని సెక్రటరీ కె. మహిదర్ తెలిపారు.

## జిపి కార్మికులను చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వం



*దమ్మపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని కార్మిక జెఎసి నాయకులు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి తలపెట్టిన నిరవధిక సమ్మె 27వ రోజుకు చేరుకోగా మంగళవారం మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు చెందిన కార్మికులు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ తమ గోడను వెలిబుచ్చారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికులను పట్టించుకోవడం లేదని నిన్న జరిగిన క్యాబినేట్ సమావేశంలో కార్మికుల ఊసే ప్రస్తావించలేదని వాపోయారు. 3వ తేదీ నుండి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో పంచాయతీ కార్మికుల గురించి ఒక నిర్ణయం చేయకపోతే ప్రగతి భవనం ముట్టడిస్తామని కావున మాకు ప్రజల సహకారం కూడా కావాలని కోరుతూ ప్రజలకు వివరించారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త:*

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవార సిఐటియు ఆధ్వర్యంలో సూపర్‌వైజర్‌కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు కందిపప్పు నెలల తరబడి సరఫరా చేయకపోతే నిరుపేద గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం ఎలా సాధ్యమౌతుందని అన్నారు. పప్పులు రాకపోతే కూరగాయలు కొని పెట్టాలని అధికారులు టీచర్‌లపై ఒత్తిడి తెస్తున్నారని ఆకాశాన్ని అంటే ధరలతో కూరగాయలు ఎలా కొని వండపెతరాని ప్రశ్నించారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేసి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాధ, నాగమణి, రాజేశ్వరి, లక్ష్మి, మణి తదితరులు పాల్గొన్నారు.

# తల్లి, కొడుకును హత్య చేసిన దుండగులు

## నారాయణపురంలో విషాదం

### రంగంలోకి దిగిన క్లూస్ టీమ్, డాగ్‌స్క్వాడ్

సత్తుపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త: తల్లీ కొడుకులను దారుణంగా హత్య చేసిన సంఘటన సత్తుపల్లి మండల, నారాయణపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం ..... నారాయణపురం గ్రామానికి చెందిన రాయల తులసమ్మ (60), కుమారుడు రాయల సత్యనారాయణ (40). వీరు సోమవారం పెన్షన్ డబ్బులు తీసుకొని ఇంటికి చేరుకున్నారు. కుమారుడు వికలాంగుడవడంతో ఇంట్లోనే ఉంటాడు. తులసమ్మ అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తుంది. వీరు బ్యాంకులో నుండి



పెన్షన్ డబ్బులు తీసుకొచ్చిన విషయాన్ని కనిపెట్టి గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి ఇంట్లోకి ప్రవేశించి తల్లీ,కొడుకులను దారుణంగా పీకలు కోయడంతో రక్తపు మడుగులో విగత జీవులుగా పడి ఉన్నారు. ఈ దారుణ సంఘటన నారాయణపురం గ్రామంలో గతంలో ఎన్నడూ జరగలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. దుండగులు హత్య చేసిన తరువాత వారి వద్ద ఉన్న డబ్బులు మరియు తులసమ్మ మెడలో ఉన్న బంగారపు గొలుసును కూడా దోచుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. సంచలంగా మారిన ఈ హత్యల జరిగిన ప్రదేశానికి కల్లూరు ఏసీపీ బొజ్జా రామానుజం, సీఐ జె. మోహన్‌బాబులు పరిశీలించారు. అలాగే ఖమ్మం నుండి ప్రత్యేక క్లూస్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ వచ్చి పరిశీలన చేయడం జరిగింది. క్లూస్ టీమ్ అక్కడి గుర్తులను, వేలిముద్రలను కూడా సేకరించడం జరిగింది. డాగ్ స్క్వాడ్ హత్య జరిగిన ఇల్లు చుట్టూ గల ఆవరణలో తనిఖీ చేసింది. మృతురాలి కుమార్తె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మోహన్‌బాబు తెలిపారు.




## కార్మిక గర్జనను విజయవంతం చేయాలి



కారేపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త : కార్మికుల హక్కుల సాధనకై ఈ నెల 4న హైదరాబాదులో జరుగు కార్మిక గర్జన విజయవంతం చేయాలని ఈప్టు నాయకులు పాయం లక్ష్మీనారాయణ, భూక్యా రమేష్, బండారి కోటేశ్వరరావులు పేర్కొన్నారు. మండల పరిధిలోని టేకులగూడెం ప్రగతిశీల గ్రామపంచాయితీ కార్మికుల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ కార్మిక గర్జన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 10లక్షలు పైగా ఉన్నటువంటి అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీలకు ఏలాంటి చట్టాలు లేకుండా శ్రమ చేస్తున్నారని వారికి ఉపాధి హామీ కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు సంక్షేమ బోర్డు లేకపోవడం వల్ల కార్మికులు నష్టపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి హమాలీలకు 60సంవత్సరాలు దాటిన తర్వాత బోర్డు ద్వారా పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. 4లేబర్ కోర్డు రద్దు చేయాలని డిమాండ్స్‌తో ఆగస్టు 4న ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కార్మిక గర్జనను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, ఎస్‌వి రాకేష్, మురళీకృష్ణ, సమ్మయ్య, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్‌తండాలో ఫాగింగ్

కారేపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త : వైరా నియోజకవర్గ కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా గ్రామ పంచాయితీలో సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీ లాల్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ వీధులలో, ఇండ్లలో దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ.... సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయితీలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాత్కాలికంగా మురికినీరు తొలగించటంతో పాటు చెత్తచెదారాన్ని తీసివేస్తున్నట్లు చెప్పారు. పంచాయితీ సిబ్బంది సమ్మెతో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కొన్ని అంతర రహదారులలో వరద నీరు నిల్వ ఉండకుండా కాల్వలు తీసి దిగువ ప్రాంతాలకు పంపిస్తున్నట్లు చెప్పారు. నివారణ కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



## బీమా చెక్కు అందచేత

మధిర ఆగస్టు1(ప్రభాతవార్త) ఖమ్మంపాడు సొసైటీ పరిధిలో ఇటీవలి మృతిచెందిన తేలుకొండిశోభనయ్య కుటుంబానికి బీమా చెక్కు రూ.50వేలను మంగళవారం డిసిసిబి వైస్ చైర్మన్ దొండ పాటి వెంకటేశ్వరరావు అందచేసారు. 18నుండి 60ఏళ్ళలోపు వయసున్న వారు సొసైటీలో రుణం తీసుకున్న వారికి బీమా వర్తిసుందని,ప్రతిఒక్కరు బ్యాంకు రుణాలను వినియోగించుకోవడంతో పాటు డిపాజిట్లను చేయాలని ఆయన కోరారు. మేనేజర్ రవికుమార్,సూపర్‌వైజర్ గోపిరెడ్డి,బ్రాంచి సిబ్బంది పాల్గొన్నారు.



## పలువురిని పరామర్శించిన మదన్‌లాల్



వైరా,ఆగస్ట్01,ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లలాల్ పర్యటించారు. 13వ వార్డులో మాదినేని లక్ష్మణ్‌కి కాలు విరిగిన విషయం తెలుసుకున్న మదన్‌లాల్ అక్కడికి వెళ్లి మాదినేని లక్ష్మణ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. 6వ వార్డులో ఇటీవల ఉయ్యూరు అప్పారావు తండ్రి మరణించారు. ఉయ్యూరి నర్సింహారావు చిత్రపటానికి నివాళులు అరినపంచారు. 8వ వార్డులో ఫనితి రాజమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజమ్మ కుమారులు ఫనితి శ్రీనివాసరావు, ఫణితి వెంకటేశ్వరరావులను పరామర్శించారు. మదన్‌లాల్ వెంట కౌన్సిలర్ మాదినేని సునీతప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, యండ్రాతి గోపాలరావు, సోందు, నల్లబోలు వెంకటరెడినడ, మొల దుర్గాప్రసాద్, మడుపల్లి క్రిష్ణ, నల్లగొండ నాని, తోటకూర వీరబాబు, పుప్పాల అనంతరామయ్య, దొంతెబోయిన గోపి, ఏడునూతల బుచ్చిరామారావు, ఏలూరి నర్సింహారావు, రంగా సత్యనారాయణ, ముదిగొండ పుల్లయ్య, అనుమోలు సైదులు ఉన్నారు.

## 10వ వార్డులో డ్రైడే

వైరా,ఆగస్ట్01,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ 10వ వార్డు గండగలపాడు గ్రామంలో కౌన్సిలర్ కర్నాటి నందిని ఆధ్వర్యంలో మంగళవారం డ్రైడే నిర్వహించారు. కౌన్సిలర్ కరనాటి నందిని మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మంత్రి కెటిఆర్ పరిసరాలు శుభ్రంగా ఉండాలని డ్రైడే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే రాములునాయక్ ఆదేశాల మేరకు పరిశుభ్రతలో భాగంగా డ్రైడే చేపట్టడం జరిగిందని కౌన్సిలర్ నందిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పి ఇస్నేపల్లి నాగమణి, ఆశా వర్కర్ సునీత, వార్డు ఆఫీసర్ అశోక్, మున్సిపాలిటీ సిబ్బంది నల్లమోతు సైదేశ్వరరావు, మేరుగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో వ్యక్తి మృతి

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 01, (ప్రభాతవార్త) మండల పరిధిలోని శాంతినగర్ సమీపంలో ఉన్న రైల్వే క్యాంపు వద్ద పనులు చేస్తున్న ఓ వ్యక్తికిఇనుపరాడ్లు కోసే మిషన్ తగిలి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. స్థానికులు తెలియజేసినవివరాల ప్రకారం గుడివాడకు చెందిన వేముల పెద్దిరాజు (30) రైల్వేపనులు చేసేందుకు కూలికి వచ్చాడని,అందులో భాగంగా ఇనుపరాడ్లు కటింగ్ చేస్తుండగా మిషన్ బ్లేడు విరిగి దవడకు కోసుకు పోవటంతో తీవ్రంగాగాయపడిన అతనిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించటంతో మెరుగైన వైద్యం కోసంకొత్తగూడెం ఏరియా హాస్పటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలియజేశారు.

## ఆర్‌టిసి ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన కెసిఆర్: ఎమ్మెల్యే రాములునాయక్



వైరా,ఆగస్ట్01,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఎమ్మెల్యే రాములునాయక్ అన్నారు. మంగళవారం వైరా ఆర్‌టిసి బస్టాండ్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి ఆర్‌టిసి ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే రాములునాయక్ పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ కెసిఆర్ ఆర్‌టిసి ఉద్యోగుల విషయంలో తీసుకున్న నిర్ణయం వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, మోటపోతుల సురేష్, షేక్ బీబాసాహెబ్, బానోతు సక్కుబాయి, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, జవ్వాజి నాగరాజు, సురేష్, నందిగామ మనోహర్, రెబ్బవరం సర్పంచ్ సాదం రామారావు, చల్లా సతీష్, దాసరి శ్రీను, లక్ష్మణ్, ముత్తయ్య పాల్గొన్నారు.

## మల్టిపుల్ అవార్డు అందుకున్న లయన్ నంబూరి



వైరా,ఆగస్ట్01,ప్రభాతవార్త: వైరా లయన్స్‌క్లబ్ చార్టర్ మెంబర్ జిల్లా నాయకులు లయన్ విడిజి2 ఎంజెఎఫ్ లయన్ నంబూరి మధుసూదనరావుకు మల్టిపుల్ ఇంటర్నేషనల్ అవార్డును హైదరాబాద్‌లో జరిగిన 320 ఫంక్షన్‌లో అందించారు. 2022-23 సంవత్సరంలో గవర్నర్ తీగల మోహన్‌రావు ఆధ్వరనయంలో జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ బాధ్యతలు తీసుకున్న నంబూరి మధు జిల్లాలో క్లబ్‌లు అన్నింటికి సేవా కార్యక్రమాలు అండగా ఉంటూ సేవా కార్యక్రమంలో తనదైన ముద్రే వేసిన నంబూరి మధు ఆర్గనైజేషన్ గ్రోత్ ఎక్సలెన్సీ అవార్డును, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి మల్టిపుల్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు చేతుల మీదుగా అందుకున్నారు. మల్టిపుల్ అవార్డు అందుకోవడం పట్ల గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, మాదినేని సునీతప్రసాద్, ఏడునూతల బుచ్చిరామారావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, లయన్స్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, సత్యంబాబు, కెవి.సుబ్బారావు, నంబూరి శ్రీనివాసరావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జునరావు, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, కొల్లా రాంబాబు, మిట్టపల్లి నాగి, రాయపూడి వెంకటేష్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ




పెనుబల్లి, ఆగస్టు 01, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని వి.యం. బంజర్ సప్తపది ఫంక్షన్‌హాల్‌లో మండల పరిధిలోని 75 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ. 75,08,700/-లు విలువగల చెక్కులను మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తన సొంత ఖర్చుతో లబ్ధి పొందిన ఆడపడచుకు చీరను బహుకరించారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మి పథకం తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద ఆడబిడ్డల వివాహాల కోసం రూ. 1,00,116/-ల చొప్పున ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి గాని, షాదీముబారక్ పథకం గాని ప్రవేశపెట్టలేదన్నారు. దేశంలో ఈ పథకం ప్రవేశపెట్టిన ఏకైక రాష్ట్రం ఒక తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు. 2017-2018 తెలంగాణ బడ్జెట్లో ఈ పథకం ఆర్థిక సహాయాన్ని రూ. 51 వేల నుండి రూ. 75, 116/-లకు పెంచారని కాల క్రమేణా రూ. 1,00,116/- అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహాలక్ష్మి, తహశీల్దార్ రమాదేవి, ఎంపిపి లక్కినేని అలేఖ్య, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, నీలాద్రి ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కోటగిరి సుధాకర్‌బాబు, ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు మందడపు అశోక్‌కుమార్, ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు కనగాల సురేష్‌బాబు, మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కొత్తగుండ్ల అప్పారావు, సంఘ సేవ యువ అధ్యక్షులు మల్లెల సతీష్, పెనుబల్లి గ్రామ సర్పంచ్ తావు నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోట ప్రభాకర్‌రావు, మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి వంగా నిరంజన్ గౌడ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం పట్ల కార్మికులలో ఆనందం

### సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ చిత్ర పటాలకు క్షీరాభిషేకం



సత్తుపల్లి, ఆగస్టు 1, (ప్రభాతవార్త):

ఆర్టీసీ సంస్థను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం విలీనం చేసి కార్మికుల జీవితాలలో వెలుగులు నింపారు. ఎంతో కాలంగా కొనసాగుతున్న రాష్ట్ర రవాణా సంస్థను ప్రభుత్వంలో భాగస్వామ్యం



చేసింది. ప్రభుత్వ సంస్థగా గుర్తించడంతో ఆర్టీసీలో పనిచేసేటటువంటి కార్మికులందరినీ కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించే విధంగా చేయడంతో సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో కార్మికులు మంగళవారం ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేసినందుకు గాను సీఎం కేసీఆర్, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చిత్ర పటలాలకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల చిరకాల కోరికను తీర్చిన సీఎం కేసీఆర్‌కు ఆర్టీసీ ఉద్యోగులందరూ రుణపడి ఉంటారని, డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి అన్నారు. గతంలో రవాణాశాఖ మంత్రిగా పని చేసిన అనుభవం ఉన్న కేసీఆర్‌కు ఆర్టీసీ ఉద్యోగుల కష్ట నష్టాల పట్ల అవగాహన ఉండబట్టే ఈ నిర్ణయం తీసుకున్నారంటూ సీఎం కేసీఆర్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లి డిపో అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, సత్తుపల్లి బస్టాండ్‌లో అధనంగా రెండవ ప్లాట్‌ఫామ్ ఏర్పాటుకు మరియు కల్లూరు నూతన బస్టాండ్ ఏర్పాటుకు శక్తి వంచన లేకుండా కృషి చేశారని ఎమ్మెల్యే సండ్ర కృషి మరువలేనిదని డిఎం రాజ్యలక్ష్మి అన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను డిఎం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో డిపో ఉద్యోగులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎం తోపాటు అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, వెల్ఫేర్ కమిటీ సభ్యులు కిరణ్ బాబు, ఆర్టీసీ ఉద్యోగులు, గ్యారేజ్‌సిబ్బంది పా ల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

కురవి,ఆగస్టు 01, (ప్రభాతవార్త)

మండలంలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం మాట్లాడుతూ.. మండలంలోని చాలా ప్రభుత్వ పాఠశాల భవనాలుశిథిలావస్థకుచేరాయని,పాఠశాలలో మూత్రశాలలు లేవన్నారు. మండలంలోని మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని అన్నిపాఠశాలలకు వర్తింపజేయాలన్నారు.

## మణిపూర్ మంటలపై శాంతియుత ర్యాలీ




కల్లూరు, ఆగస్టు 01, (ప్రభాతవార్త)

మణిపూర్ ఘటనపై క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రహదారిపై ప్రదర్శన నిర్వహించి మణిపూర్ ఘటనపై సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని, శాంతి నెలకొల్పాలని కోరుతూ మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సంజీవ రావు, సుదర్శన్, డేవిడ్ రాజ్, ఆయా సంఘాల పాస్టర్లు ర్యాలీలో పాల్గొన్నారు. మరణించిన వారి ఆత్మలకు శాంతించాలని మౌనం పాటించారు.

## చలో హైద్రాబాద్ కార్మిక గర్జనను జయప్రదం చేయండి




తల్లాడ, ఆగస్టు 01, (ప్రభాతవార్త)

కార్మిక సమస్యల సాధనకై ఈ నెల 4న పదివేల మంది కార్మికులతో హైద్రాబాద్‌లో జరిగే కార్మిక గర్జనను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన తల్లాడలో కార్మిక సెంటర్లో కార్మికులతో కలిసి హైద్రాబాద్ కార్మిక గర్జన కార్యక్రమ ప్రచార గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని నిలువు దోపిడికి గురిచేస్తున్నాయని విమర్శించారు. హమాలి,మోటార్, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ ప్రయోజనాలు పెంచాలని, సహజ మరణానికి గురైన కార్మికుడికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, పెళ్ళి కానుక, ప్రసూతి కానుక లక్ష రూపాయలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక గర్జన పేరుతో ఆగస్టు 4న హైద్రాబాద్‌లో జరిగే కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె. లాల్‌మియా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సంఘటిత, అసంఘటిత కార్మికుల హక్కులు, వేతనాలు, ఇతర సమస్యల సాధనకై భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టియు) కార్మిక గర్జన నిర్వహిస్తుందని రానున్న ఎన్నికల నేపథ్యంలో కార్మిక సమస్యలు ఎజెండాగా పాలకవర్గ పార్టీలు ఆలోచించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక వర్గం డి. రమణ, నాగుల్‌మీరా, నాగయ్య, గురవయ్య, పెద్దకంటి కృష్ణయ్య, శ్రీను, నరేష్, రవి, రామకృష్ణ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ నుండి పది కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరిక

- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే సండ్ర



పెనుబల్లి, ఆగస్టు 01, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని రామచంద్రరావు బంజర్ గ్రామానికి చెందిన పది కుటుంబాలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతోనే అభివృద్ధి సాధ్యమని వారు గ్రహించి ఎమ్మెల్యే సండ్ర సమక్షంలో పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపిపి లక్కినేని అలేఖ్య వినీల్, నీలాద్రి ఆలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కనగాల సురేష్, మందడపు అశోక్‌కుమార్, చెక్కిలాల లక్ష్మణరావు, వంగా నిరంజన్‌గౌడ్, భూక్యా ప్రసాద్, కోట ప్రభాకర్, కోట ప్రసాద్, మరీదు చంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు మరకాల చంటి, యలమర్తి శ్రీనివాసరావు, యలమర్తి రాంబాబు, కోమటి వెంకటేశ్వరరావు, తడికమళ్ళ జయరావు, మరకాల వెంకటేశ్వరరావు, పరిగడపు రాములు, మరకాల రాంబాబు, సింగిశాల కృష్ణ, కొలికపోగు వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎంపిటిసి నాగమ్మని కలిసిన మానవతారాయ్

కల్లూరు, ఆగస్టు 01, (ప్రభాతవార్త)



మండల పరిధిలోని చండ్రుపట్ల ఎంపిటిసి కుక్క నాగమ్మని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్, ఐఎన్‌టియుసి సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరి రావి నాగేశ్వరరావులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గ రాజకీయాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు దామాల రాజు, ఐ. కృష్ణ, ఖమ్మంపాటి కాంతారావు, గుగులోతు కృష్ణ, మోరబోయిన ప్రసాద్ యాదవ్, భూక్యా రవీందర్, ఏడుకొండలు, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో ఉచిత వైద్య శిబిరం



కల్లూరు, ఆగస్టు 01, (ప్రభాతవార్త)

కల్లూరు పట్టణ పరిధిలోని శాంతినగర్‌లో కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్ 60 మంది రోగులను పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు వహించాలని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొండూరు కిరణ్, ఎఎన్ఎం రజని, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



కామేపల్లి, ఆగస్టు 1 (ప్రభాతవార్త):

పశువైద్య,పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుండి 26వరకు కామేపల్లి మండలంలో అన్ని గ్రామాలలో ఆవుజాతి, గేదె జాతి పశువులకు ఉచితంగా గాలికుంటువ్యాధి, ముద్ద చర్మ వ్యాధి నివారణా టీకాలు,నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరుగుతుందని మండల పశువైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ మంగళవారం తెలిపారు.పాడి రైతులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ మేరకు మండలంలో ప్రచార కార్యక్రమం నిర్వహించి రైతులను చైతన్య పర్చడం జరిగింది అన్నారు.

## కోట మైసమ్మ ఆలయంలో హుండీల లెక్కింపు



కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్తలింగాల కోట మైసమ్మ దేవాలయంలో హుండీలను ఖమ్మం దేవాదాయ శాఖ పరిశీలకురాలు ఆర్. సమత పర్యవేక్షణలో నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య, చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు సమక్షంలో మంగళవారం లెక్కించారు.హుండీల ద్వారా 47రోజులకు గాను రూ.41,953 రావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బడాటి వరప్రసాద్, అర్చకులు బి.వెంకటపుల్లయ్యశర్మ, సిబ్బంది, భక్తులు శ్రీకాంత్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో కలిసి వరి నాట్లు వేసిన ఏవో తారాదేవి



కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామంలో రైతులు,వ్యవసాయ కూలీలతో కలిసి ఏవో బి.తారాదేవి మంగళవారం నాట్లు వేశారు.వ్యవసాయ క్షేత్ర పర్యటనలో భాగంగా వరినాట్ల ప్రక్రియను పరిశీలించి వారితో కలిసి నాట్లు వేశారు.నాట్లు వేయు విధానంలో మెలకులవలను రైతులకు వివరించి చైతన్య పరిచారు.రైతు పాత్రను పోషించారు.వ్యవసాయ పనులను నిర్వహించి ఇటు రైతులను అటు కూలీలను ఉత్సాహపరిచారు.

- నాటు పెట్టే విధానంలో మెలకువలు....

నారు తీసేటప్పుడు లేత ఆకుపచ్చ రంగులో ఉన్న 4 నుంచి 6 ఆకుల ఉన్న నారును నాటుకు ఉపయోగించాలని, వానాకాలంలో చదరపు మీటర్లకు 33కుదుళ్ళు ఉండే విధంగా నారు పెట్టుకోవాలని, నాటిన తర్వాత ప్రతి 2మీటర్లకు 20 సెంటీమీటర్లు చొప్పున కాలి బాటలు తీసుకోవాలని,ఈ విధంగా కాలిబాటలు తీయడం వలన పైరుకు గాలి వెలుతురు బాగా సోకి చీడపీడలు ఉధృతి కొంత వరకు అదుపులో ఉంచుకోవచ్చు.ఎరువులు పురుగు మందులు కలుపు మందులు వాడడానికి ఈ బాటలు అనువుగా ఉంటాయి.పైరు పరిస్థితిని గమనించడానికి ఈ బాటలు ఎంతగానో ఉపయోగపడతాయి.నారు కొసలు తుంచినాట్లు పెట్టుకోవడం వలన ఏమైనా పురుగు సంబంధించిన గుడ్లు ఉన్నట్లయితే నశించిపోతాయి.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఎస్కె మున్ని,కొమ్మినేపల్లి వీఆర్ఏ బాదావత్ సురేష్, రైతులు సామినేని వెంకటేశ్వర్లు, సామినేని శ్రీనివాసరావు, లకావత్ కైక, బదావత్ బుజ్జి, ఆంగోత్ విజయ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డా.అరుణ

ముదిగొండ, ఆగస్టు 1, ప్రభాతవార్త :



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ముదిగొండ మండల వైద్యాధికారి అరుణదేవి తెలిపారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కలుషిత ఆహారం త్రాగునీరు వల్ల కలరా, డయేరియా, కామెర్లు వంటి వ్యాదుల నుంచి ఆరోగ్యం కాపాడుకోవడానికి కాచి వడగాచిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సురక్షితమైన నీటిని తాగాలని, చిన్నపాటి జ్వరం వచ్చిన వైద్యులను సంప్రదించాలన్నారు. గ్రామాల్లో ఇండ్లలో ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్తో క్లోరినేషన్ చేయాలన్నారు. పాహెచ్సీలో సీజనల్ వ్యాధులను మందులు అందుబాటులో ఉన్నాయి. వైరల్ ఫీవర్ వచ్చినప్పుడు తగిన టెస్టులు నిర్వహించేందుకు పీహెచ్సీలో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయి. సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అవగాహన కల్పించడంతో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ద్వారా ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగామణ కల్పిస్తున్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నీటి నిల్వలు ఇంటి చుట్టూ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్దుల విషయంలో అత్యంత జాగ్రత్త అవసరమన్నారు.

## రైతులు పత్తి పంటలో మురుగు నీటిని తీసివేయాలి

**వేరు కుళ్ళు తెగులు నివారణకు చర్యలు చేపట్టాలి**



కారేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

రైతులు పత్తి పంటలో మురుగు నీటిని తీసివేయాలని ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ. శ్రీనివాసరావు కోరారు.కామేపల్లి మండలం కొండాయిగూడెం రెవిన్యూలో మంగళవారం పర్యటించి పత్తి రైతులకు సాగు విధానంలో పలు సూచనలు చేశారు.కురిసిన వర్షాలకు పత్తి పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ప్రస్తుతం పత్తి పెరుగుదల దశలో ఉందని భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పంట నుండి పత్తి మురుగు నీటిని తీసివేయాలని, పత్తిలో నాటిన బయటకు పంపిన తర్వాత పసుపు రంగుగా మారిన పంటను సాధారణ స్థాయికి తీసుకురావడానికి మొక్క వయస్సును బట్టి 5-10గ్రాముల పొటాష్యం నైట్రేట్ (13-0-45) లేదా 19-19-19లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, పత్తిలో ఎకరాకు 20-25 కిలోలు యూరియా, పోటాష్ 10 కిలోలు ఎరువులను మొక్క 5-6సెంటి మీటర్ల దూరంలో గుంతలు తీసి వేయాలని అన్నారు.అధిక తేమ వల్ల నల్ల నేలల్లో పత్తి మొక్కలకు వేరు కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది.దీని నివారణకు 3గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 1 గ్రాము కార్బండజిమ్ లీటరు నీటిలో కలిపి, ఆ ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల పాదుల చుట్టూ నేలపై పోయాలని, పత్తి పంట విత్తిన 20 నుంచి 25రోజులలో వచ్చే గడ్డి జాతి, వెడల్పాకు కలుపు మొక్కలను నివారించడానికి క్విజలాఫాప్ ఈథైల్ 2మిల్లి లీటర్లు + పరిథియో బ్యాక్ సోడియం 1.25మిల్లి లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి బి.తారాదేవి, వ్యవసాయ విస్తరణాధికారులు ఎస్కె మున్నీ, రైతులు లకావత్ రాములు, భద్రయ్య, ఉపేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలి

సిరోలు, ఆగస్టు01, ప్రభాతవార్త

విద్యార్థిని విద్యార్థులందరు వ్యక్తిగత శుభ్రతను అలవర్చుకోవాలని డాక్టర్ విరాజిత అన్నారు. మంగళవారం ఏకలవ్య బాలికల గురుకులంలో కురవి పిహెచ్సి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గురుకులంలో 208మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. విద్యార్థిని విద్యార్థులందరు ప్రతిరోజు శుభ్రతపాటించాలని, ఉతికిన దుస్తులను మాత్రమే ధరించాలన్నారు.

## పాలేరు



## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు ఎంతో అవసరమని నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. ఐసిడిఎస్ తిరుమలాయపాలెం ప్రాజెక్ట్ పరిధిలోని చెరువుమాధారం గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం నందు మంగళవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల వారోత్సవాల ర్యాలీని ఎంపిడివో కే.జమలారెడ్డి ప్రారంభించారు. ప్రతి బిడ్డకు తల్లిపాలు ఎంత అవసరమో ఆయన తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్లకు ఆయన పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం గ్రామ సర్పంచ్ ఈవూరి సుజాత, మండల ఐజీఎస్ ఏపివో ఆర్.సునిత, అంగన్వాడీ టీచర్ కోటేశ్వరి, వివో వెంకటలక్ష్మీ, వర్కర్ రాంబాయి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గర్భిణీస్త్రీలు, తల్లులు, ఆరోగ్య కమిటీ సభ్యులు, మధ్యాహ్నం భోజనం వర్కర్స్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ ప్రసాదు బదిలీ

నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:



నేలకొండపల్లి తహసీల్దార్ దార ప్రసాదు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం సంభంధిత ఉన్నతాధికారుల నుంచి బదిలీ ఉత్తర్వులు అందాయి. రాబోయే అసెంబ్లీ జనరల్ ఎన్నికల దృష్ట్యా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో గల తహసీల్దార్ల బదిలీల ప్రక్రియలో భాగంగా ఈ బదిలీ జరిగింది.

## జిపి కార్మికులు వినతిపత్రాలు అందచేత



నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న రిలే నిరవధికదీక్ష సమ్మెలో భాగంగా 27వ రోజైన మంగళవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు గల ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై గ్రామ పంచాయతీ కార్మికులు ఆటపాటలతో వినూత్నరీతిలో సిఎం కేసిఆర్, మంత్రులు కేటిఆర్, హరీష్రావు, ఎర్రబెల్లి దయాకరరావు, సబిత ఇంద్రారెడ్డిల ముఖాల మాస్కులుగా ధరించిన వారికి గ్రామ పంచాయతీ కార్మికులు వినతిపత్రాలను అందచేస్తూ మానవహారం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికి హెల్త్కార్డులు ఇవ్వాలని వారు నినాదాలు చేసారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవాధ్యక్షుడు షేక్.రహమతుల్లా, ఉపాధ్యక్షులు ములుగురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొట్టపింజర బాబు, ప్రధాన కార్యదర్శి జార్జి, కోశాధికారి వాసిపల్లి అనిత, ప్రచార కార్యదర్శి ఎస్కే.మస్తాన్, సభ్యులు వంగూరి నాగరాజు, గండారపు సైదయ్య, సుధాకర్, కొలికపొంగు వీరబాబు, ఉస్మాన్, బాబు, భూక్య వెంకటేశ్వర్లు, వీరయ్య, సూర్యం, బుచ్చిరాములు, జానమ్మ, వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూముల ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు

**-పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం**
**-కొత్త పోడు ఇకపై ఉండదు....**
**-అటవీ రక్షణ, రెవెన్యూ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్**



ఖమ్మం, ఆగస్టు 1, ప్రభాతవార్త : అటవీ భూముల ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, ఐడీఓసీలోని సమావేశ మందిరంలో అధికారులతో అటవీ రక్షణ అటవీ రెవిన్యూ సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అడవిపై ఆధారపడి, దానిపై జీవనం సాగిస్తున్న వారికి హక్కులు కల్పించడానికి ఆర్వోఎఫార్ చట్టం రూపొందించారని అన్నారు. ఈ చట్టం క్రింద మొదటి విడతలో 5644మందికి పట్టాలు ఇవ్వగా 2వ విడతలో 6,500ల మందికి పట్టాలు ఇచ్చామన్నారు. పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం ఇకపై ఒక ఇంచు అటవీ భూమి ఆక్రమణకు గురికాకుండా చూడడానికి ప్రభుత్వం ఈ చట్టం తెచ్చిందన్నారు. ఈ చట్టంపై ఇప్పటికే అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి వారి నుండి అటవీ రక్షణకు హామీపైతీర్మానం తీసుకున్నట్లు పీసా గ్రామ సభలు నిర్వహించి అటవీ రక్షణ హామీపై తీర్మానం తీసుకున్నట్లు అటవీ రక్షణపై సంబందిత సర్పంచ్‌ను బాధ్యునిగా చేసినట్లు ఆయన అన్నారు. ఒక్క చెట్టు నరికివేతకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అర్హులందరికి పోడు పట్టాలు ఇచ్చి హక్కులు కల్పించినట్లు కొత్తపోడు ఇకపై ఉండదని ఆయన స్పష్టం చేశారు. అడవులను కాపాడే బాధ్యత మనందరిపై ఉందని, ఎవ్వరు అడవుల జోలికి వెళ్ళవద్దని ఆయన తెలిపారు. ఇప్పటికే పట్టాలు పొందిన వారు అదనంగా పోడుకు పాల్పడితే వారికి ఉన్న పట్టాలను రద్దు చేయడం, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆర్వోఎఫార్ క్రింద ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తామని కలెక్టర్ అన్నారు. పంట అయ్యాక పాత్ర పంటను కాల్చడం చేస్తున్నారని, దీంతో వాతావరణ కాలుష్యంతో పాటు భూసారం దెబ్బతింటుందని, ఈ దిశగా వ్యవసాయ విస్తరణ అదికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.... చాలా సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న పోడు సమస్య పరిష్కారం అయినట్లు తెలిపారు. ఆర్వోఎఫార్ ప్రక్రియ పూర్తి అయ్యాక, మధ్య వర్తులు అమాయకులను మోసం చేస్తున్నారని, కొత్తగూడెం ఇతర ప్రాంతాల గుత్తికోయలకు ప్రలోభపెట్టి డబ్బులు వసూలు చేసి పోడుకు చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా అటవీ అధికారి సిద్దార్ధ్ విక్రమ్‌సింగ్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, అటవీ, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్

కొత్తగూడెం, ఆగస్టు 1 - ప్రభాతవార్త: జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మర్యాద పూర్వకంగా కలిశారు. కోర్టులోని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కోర్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనితావాణి పాల్గొన్నారు.

## జీసీసీ యూనియన్ ఎన్నికలో దీపులాల్ ప్యానల్ ఘన విజయం



భద్రాచలం, ప్రభాతవార్త : తెలంగాణ వ్యాప్తంగా గిరిజన కార్పొరేషన్‌లో జరిగిన యూనియన్ ఎన్నికలలో ఆదివారం బానోత్ దీపులాల్ సంబంధించిన ప్యానల్ ఘన విజయం సాధించింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గిరిజన కార్పొరేషన్‌కు చెందిన 142 మంది ఉద్యోగులు డీజీఎం సాంబశివరావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఉన్న ప్రధాన కార్యాలయం వద్ద ఎన్నికలు నిర్వహించగా బానోత్ దీపులాల్ ప్యానల్ అత్యధిక మెజార్టీతో రాము ప్యానల్‌పై విజయం సాధించారు. ఈ యూనియన్ నందు ప్రెసిడెంట్‌గా దీపులాల్, వైస్ ప్రెసిడెంట్‌గా యాకయ్య, జనరల్ సెక్రటరిగా ఇస్సాక్, ట్రెజరర్‌గా సాయిబాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సిద్ద మనోహర్, ఎం.వెంకటరాజ్యం, బాలు, యశ్వంత్, భీమ్‌రావు, స్వామి, రాంబాబు, బలరాం, హరేరాం, రమేష్‌లను ఎన్నుకోవడం జరిగింది. అయితే గత సంవత్సరం కూడా ఇదే యూనియన్ ఎన్నిక కావడం గమనార్హం.



## వరద ప్రభావిత ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1: మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వరద ప్రభావిత గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శివకుమార్ తెలిపారు. మంగళవారం మణుగూరు మున్సిపాలిటీలోని చిన్నరావిగూడెం, కమలాపురం, అన్నారం గ్రామాల్లో ప్రత్యేకంగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు, విష జ్వరాల పట్ల అవగాహన కల్పించినట్లు, పరిసరాల పరిశుభ్రతపై సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనీష, డాక్టర్ అనూష, లింగ్యానాయక్, రాంప్రసాద్, ఉమేష్, వెన్నెల, వెంకటలక్ష్మీ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పనిచేస్తున్న తహసీల్దార్ల బదిలీలు

కొత్తగూడెం, ఆగస్టు 1 - ప్రభాతవార్త: జిల్లాలో పనిచేస్తున్న తహసీల్దార్లను ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీ చేస్తూ సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో పనిచేస్తున్న కేవీ శ్రీనివాసరావు, ఏ.రాజేంద్రకుమార్, వి.సురేష్‌కుమార్, శివవ్వ, పీవీ రామకృష్ణ, సీహెచ్ శేషగిరి రావు, ఉషా శారద, లుథర్ విల్సన్, స్వామి, ఎంఏ రాజు, నాగేశ్వరరావు, వి.రవికుమార్‌లను ఖమ్మం జిల్లాకు బదిలీ చేయగా, ఎం.భద్రకాళి, బి.భగవాన్ మూర్తిలను మెహబూబాబాద్ జిల్లాకు బదిలీ చేశారు.

# మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి 134 శాతం నమోదు



**-ఇప్పటి వరకు ఏరియాలో 1095 ఎంఎం వర్షపాతం**
**-ఓసీ క్వారీలోకి చేరిన నీటిని బయటకు పంపుతున్నాం**
**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసం 134 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక జీఎం కార్యాలయం లోని కాన్ఫిరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 7,76,500 లక్షల టన్నులకు గాను 10,46,448 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు. మణుగూరు ఏరియా నుండి 10.46 లక్షల టన్నుల బొగ్గును రవాణ చేయడం జరిగిందన్నారు. 12లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ వెలికితీత లక్ష్యానికి గాను 7.58 లక్షల క్యూబిక్ మీటర్లు తీయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఏరియాలో 1095 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. అన్ని ఓసీ క్వారీల్లో నిండిన వర్షపు నీటిని 23 మోటార్ల ద్వారా బయటకు పంపడం జరుగుతుందన్నారు. వర్షాల వల్ల అంతర్గత రోడ్లు దెబ్బతిన్నాయని అన్ని రోడ్లను మరమ్మత్తులు చేయడం జరుగుతుందన్నారు. ముందస్తు జాగ్రత్తగా నీటిని బయటకు పంపేందుకు మోటార్లను సిద్దంగా ఉంచుకోవడం జరిగిందన్నారు. 5అన్ని రోడ్లు దెబ్బతినడం వల్ల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడిందాన్నరు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, ఏజీఎం డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీయర్ ఎం.నర్సి రెడ్డి, మణుగూరు, పీకే ఓసీ పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, కేపీయూజీ ఏజెంటు వీరభద్రరావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావ్, డీవైసీఎంవో మేరీ కుమారి, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, సింగు శ్రీనివాస్, అబ్దుల్ షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపుంజుల వాగు బ్రిడ్జికి స్మాల్ డ్యామేజ్

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి కోడిపుంజుల వాగు బ్రిడ్జికి స్మాల్ డ్యామేజీ అయ్యిందని, కేవలం అప్రోచ్ రోడ్డు మాత్రమే దెబ్బతిన్నదని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 2010 సంవత్సరంలో నమోదు అయిన వర్షపాతాన్ని పరిగణలోకి తీసుకుని బ్రిడ్జిని డిజైన్ చేసి నిర్మించినట్లు, ఒకే రోజు 278 ఎంఎం వర్షపాతం ఏరియాలో కురవడంతో భారీగా వరద వచ్చిందని దాంతో స్మాల్ డ్యామేజ్ బ్రిడ్జికి జరిగిందన్నారు. అన్ని రకాలుగా ఆలోచించి బ్రిడ్జి నిర్మించినట్లు, చిన్న డ్యామేజికి ఎంతో నష్టం జరిగినట్లు ఆరోపిస్తున్నారని అన్నారు. నాణ్యత ప్రమాణాతోనే బ్రిడ్జి నిర్మించామని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మానానికి రూ.80 లక్షలు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు.

## నలుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 1 - ప్రభాతవార్త: మండలంలోని అనిశెట్టిపల్లి అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తుల్ని లక్ష్మీదేవిపల్లి పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.25 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. మరో ఐదుగురు పరారీలో ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు లక్ష్మీదేవిపల్లి పోలీసులు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.